




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :206 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 31 - జనవరి - 2026


## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ



**లేఖలో జరిగిన పరిణామాలు, దర్యాప్తులో తేలిన అంశాలు ప్రస్తావన**

**లడ్డూల్లో కల్తీ జరిగినట్లు నిర్ధారించడం సహా దిద్దుబాటు చర్యలు సూచించిన సిట్**

తిరుపతి : తిరుమల కల్తీ లడ్డు వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ రాసినట్లు తెలుస్తోంది. లడ్డూ కల్తీ జరిగిన పరిణామాలు, దర్యాప్తులో తేలిన అంశాలు లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. 2019-24 మధ్య లడ్డూ ప్రసాదంలో అనేక తప్పిదాలను సిట్ లేఖలో ప్రస్తావించింది. లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించటంతో పాటు భవిష్యత్తు దిద్దుబాటు చర్యలను సూచించినట్లు సమాచారం. సిట్ లేఖను పూర్తిగా అధ్యయనం చేశాక స్పందించాలని ప్రభుత్వ భావిస్తోంది. సిట్ క్లీన్ చిట్ అంటూ ప్రజల్ని వైఎస్సార్సీపీ తప్పుదోవ పట్టించే యత్నాలపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. తప్పుడు ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. భక్తుల విశ్వాసం, టీటీడీ ప్రయోజనాలు కాపాడే విషయంలో మిగతా..2లో

## మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం



**గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ**

**వనదేవతల దర్శనానికి పోటెత్తిన భక్తజనం**

**నేడు మేడారం వెళ్లనున్న తెలంగాణ గవర్నర్**

**కరెంట్ కోతలతో ఉద్రిక్తత.. మంత్రి కారు ధ్వంసం**

**వీఐపీలకే ప్రాధాన్యమంటూ పోలీసులపై విమర్శలు**

హైదరాబాద్ : మేడారం మహా జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వన దేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. దీంతో మేడారం పరిసరాలు జనసంద్రంగా మారాయి. మిగతా..2లో

## రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదు



- తెలంగాణ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని హరీశ్ మండిపాటు
- కత్తి చంద్రబాబుది, పొడిచేది రేవంత్ రెడ్డి అని విమర్శ
- చంద్రబాబుకి గురుదక్షిణ చెల్లిస్తున్నాడని మండిపాటు

## ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పోటీ పడే విధంగా ఎదగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.**



మిగతాది 2లో

హైదరాబాద్: ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పోటీ పడే విధంగా ఎదగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రంగారెడ్డి జిల్లా మొగలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల ఉత్సవాలకు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖంగా ఎదగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి పై ప్రత్యేక దృష్టిని పెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అత్యాధునిక సౌకర్యాలతో రూ. 22 వేల 500 కోట్ల రూపాయలతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు.

**ప్రజలను అవసరాలను తీర్చే నాయకుని ఎన్నుకోవాలి: ఎంపీ ఈటెల రాజేందర్**

ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క పాఠశాలను 25 ఎకరాల ప్రాంగణంలో రూ.200 కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలతో రూపకల్పన చేసి నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమల యజమాన్యాలకు అవసరమైన విధంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని, దేవుడు సహకరిస్తే ఆర్థిక పరిస్థితి బాగుపడితే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారాన్ని అందిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టామని


## ఫాంహౌస్ లో కేసీఆర్ తో సమావేశమైన కేటీఆర్

- ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కొనసాగుతున్న భేటీ
- మున్సిపల్ ఎన్నికలు, సిట్ నోటీసులపై కొనసాగుతున్న చర్చ
- నిన్న కేసీఆర్ తో భేటీ అయిన హరీశ్ రావు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ లో వీరి భేటీ కొనసాగుతోంది. మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు తదితర అంశాలపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కేసీఆర్ తో నిన్న హరీశ్ రావు భేటీ అయిన సంగతి తెలిసిందే. సిట్ అడిగే ప్రశ్నలు, సమాధాలు ఇచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వీరు చర్చించినట్టు తెలుస్తోంది. కేసీఆర్ కు అందిన నోటీసులను ఎలా ఎదుర్కోవాలి, ఈ విషయాన్ని పార్టీకి నష్టం కలగకుండా ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశంపై మిగతా..2లో

## భారతదేశ బడ్జెట్ చరిత్ర..



- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సరికొత్త రికార్డును సృష్టించేందుకు సిద్ధమయ్యారు.
- ఫిబ్రవరి 1 బడ్జెట్‌తో వరుసగా 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా గుర్తింపు సొంతం చేసుకోనున్నారు.

ఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. మిగతా..2లో

## విద్యాసంస్థల్లో బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్‌ను అందుబాటులో ఉంచాలి‘

- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- రుతుక్రమ ఆరోగ్య హక్కు అనేది రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులోని భాగమని వ్యాఖ్య



ఇది తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది.

ఢిల్లీ : విద్యాసంస్థల్లో చదువుతున్న బాలికల రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే బాలికలకు ఉచితంగా బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉంచాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బాలికల ఆరోగ్యం, గౌరవం, విద్యా హక్కుల పరిరక్షణకు

**బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల!**

జస్టిస్ జేబీ. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది. “రుతుక్రమ ఆరోగ్య హక్కు అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద వచ్చే జీవన హక్కులో భాగం“ అని బెంచ్ వ్యాఖ్యానించింది. బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారి చదువు, ఆరోగ్యం, గౌరవం దెబ్బతింటాయని, ఇది సమానత్వ హక్కుకు కూడా విరుద్ధమని న్యాయస్థానం అభిప్రాయపడింది.పరిశుభ్రత, భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా!

## రాష్ట్రపతి ఇచ్చిన కండువాను రాహుల్ ధరించకపోవడం అగౌరపరచడమే

- అసోం రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పట్టించుకోవడంలేదు
- రాష్ట్రపతి బహుకరించిన కండువాను ధరించడానికి నిరాకరించారు- అమిత్ షా



ఢిల్లీ: అసోం రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పట్టించుకోలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్వహించిన ‘ఎట్ హోమ్‘ కార్యక్రమంలో ఆమె బహూకరించిన ‘గమోసా‘ (కండువా)ను ధరించడానికి ఆయన నిరాకరించారని విమర్శించారు. అది ఈశాన్య ప్రాంతాన్ని అగౌరవపరచడమేనని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తనకు నచ్చినట్లు ఉండవచ్చు కానీ, బీజేపీ అధికారంలో ఉన్నంత కాలం అసోం సంస్కృతి సంప్రదాయాలను అగౌరపరిస్తే సహించేదిలేదని ఆయన తేల్చి చెప్పారు.

**తుపాకులు, తూటాలు తప్ప ప్రజలకు ఏమిచ్చారు!**

## పక్కపక్కనే వందేభారత్ రైళ్లు



- విజయవాడ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుడి తిప్పలు
- 6వ నంబరు ప్లాట్‌ఫాంలో ఉన్న రైలుకు బదులు 7వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న రైలు ఎక్కి, ప్రమాదకరంగా దిగిన ప్రయాణికుడు

ఢిల్లీ : ఎంత తొందరగా వెళ్లాల్సి వచ్చినా మనం ఎక్కాల్సిన రైలు గానీ, బస్సు గానీ, మరేదైనా వాహనమో ఎక్కితేనే గమ్యానికి చేరుకుంటాం. అలా కాకుండా ఏదో ఒక దాంట్లో, వచ్చిన దాంట్లో వెళ్దామంటే గమ్యం అగమ్యగోచరమవ్వడం ఖాయం. కొన్ని సార్లు ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. రైల్వే స్టేషన్లో అయితే ప్లాట్ ఫాం నెంబర్లతో గందరగోళంలో పడేవాళ్లు ఎందరో ఉన్నారు.

## బిగ్ షాక్.. కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించిన సిట్..

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే అంశంపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు.**

**ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు..**



హైదరాబాద్, జనవరి 29: ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, నిన్న(గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఈ నోటీసులపై స్పందించిన కేసీఆర్.. ఈ మేరకు సిట్ అధికారులకు గురువారం లేఖ రాశారు. శుక్రవారం విచారణకు హాజరు కాలేనని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

## కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం

- అన్ని రంగాల్లో ఏపీని నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యమని స్పష్టీకరణ
- పాదయాత్ర అనుభవాలు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామన్న యువనేత
- నైతిక విలువల కోసం చాగంటిని సలహాదారుగా నియమించామని వెల్లడి



అమరావతి : “ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది“ అంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో ‘హలో లోకేశ్‘ పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి యాంకర్ గా వ్యవహరించారు. జీవితంలో తీసుకునే కొన్ని నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయని, తన జీవితంలో పాదయాత్ర అలాంటి కీలక నిర్ణయమని లోకేశ్ అన్నారు. పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలు, యువత ఆశలు, ఆకాంక్షలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించిందని తెలిపారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం

ఆ యాత్రలో తాను ఎంతో నేర్చుకున్నానని, నాటి అనుభవాలనే ఇప్పుడు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల నుంచి సూచనలు స్వీకరించేందుకు, వారి మనోగతాన్ని తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా విద్యార్థులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని, పాఠ్యప్రణాళిక మెరుగుదలకు ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. సీఎస్ఆర్ తరహాలో పరిశ్రమలు కూడా పరిశోధనలకు నిధులు కేటాయించాలని ఆయన సూచించారు. మనం ఏ స్థాయిలో ఉన్నా నైతిక విలువలను మరవద్దని విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో నైతిక విలువలు నేర్పించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని తెలిపారు. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇచ్చినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు తీసుకోవడం లేదని గుర్తుచేశారు. 'అమ్మకు చెప్పలేని పని మనం చేయకూడదు' అనే చాగంటి మాట ఎంతో శక్తిమంతమైనదని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టాలన్న లక్ష్యంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

## పక్కపక్కనే వందేభారత్ రైళ్లు

దీనికి తోడు రైళ్ల సమయ పాలనకో తరచూ తేడాలు ఉండటం ప్రయాణికులకు మరింత ఇబ్బందికరంగా మారుతున్నాయి. కొన్ని సార్లు మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ అనివార్య కారణాలతో ఏదో ఒక పొరపాటు జరుగుతూనే ఉంటుంది. ఇలాంటి ఘటనే తాజాగా విజయవాడ రైల్వే స్టేషన్ లో జరిగింది. 6వ ప్లాట్ ఫాంకు బదులు 7: ప్రతీ రోజు విశాఖ నుంచి సికింద్రాబాద్, సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే వందేభారత్ రైళ్లు ఐదు నిముషాల తేడాతో విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఆగుతాయి. దీంతో ప్రయాణికులు తికమక పడి ఒక రైలుకు బదులు మరో రైలు ఎక్కి ఇబ్బంది పడుతున్న సంఘటనలు తలెత్తుతున్నాయి. అయితే తాజాగా ఒక ప్రయాణికుడు సికింద్రాబాద్‌కు వెళ్లడానికి వందేభారత్ లో టికెట్ బుక్ చేసుకున్నాడు. ఆ క్రమంలోనే విజయవాడ రైల్వే స్టేషన్ కు వెళ్లాడు. అప్పటికే ప్లాట్ ఫాం మీద రైలు కదలడానికి సిద్ధంగా ఉండటాన్ని గమనించాడు. దీంతో తాను ఎక్కాల్సిన రైలు వెళ్లిపోతుందని భావించి, కంగారులో 6వ నంబరు ప్లాట్‌ఫాంలో ఉన్న రైలుకు బదులు 7వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న రైలు ఎక్కడానికి వచ్చారు.

## ప్రపంచ దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 40% డైట్ చార్జీలను, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని తెలిపారు.

### సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖులు

బూర్గుల తీసుకువచ్చిన చట్టాలను ఇక్కడ ప్రదర్శన చేస్తే నేటి సమాజానికి తెలియజేసిన వారమవుతామని అన్నారు. అలాగే పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులను మంజూరి చేయిస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన పంచవర్ష ప్రణాళికలతో నేడు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. చరిత్ర ఎప్పుడు ప్రస్తుతానికి కులమానమని, భవిష్యత్తుకు మార్గదర్శకమని మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యతోనే వ్యక్తికి, కుటుంబానికి సమాజంలో పేరు వస్తుందని, నేడు తల్లిదండ్రులు తమ పిల్లలకు స్థిర చరాస్తుల కంటే విద్యను అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన మంత్రులు..

మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150 వసంతాల కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అకస్మాత్తుగా మొగలిగిద్ద కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. పాఠశాలలో, వసతి గృహంలో సౌకర్యాలను విద్యార్థినీలను అడిగి మంత్రులు తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి మంత్రులు వసతి గృహంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థినీలతో మాట్లాడుతూ పాఠశాల ఎలా ఉంది, భోజన వసతులు ఎలా ఉంది అంటూ విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.

## మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం

భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం అధికారులకు సవాలుగా మారింది. మరోవైపు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నేడు మేడారం సందర్శించి, వన దేవతలకు మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆయన పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి చేరడంతో గురువారం అర్ధరాత్రి నుంచే భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడం ప్రారంభించారు. అయితే, గురువారం రాత్రి జాతర ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆగ్రహానికి గురైన కొందరు భక్తులు, అక్కడే ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కారు అద్దాలను, సమీపంలోని దుకాణాలను ధ్వంసం చేశారు. ఈ నెల 28న ప్రారంభమైన ఈ జాతర 31న ముగియనుంది. జాతరకు వీఐపీలు, వీవీఐపీలు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఐజీ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో 25 మంది ఐపీఎస్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అయితే, పోలీసులు వీవీఐపీలు, వారి కుటుంబాల సేవకే పరిమితమై సామాన్య భక్తుల రద్దీని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ వన దేవతలను దర్శించుకున్నారు.

## ఫాంహౌస్ లో కేసీఆర్ తో సమావేశమైన కేటీఆర్

నిన్న హరీశ్ తో, కేటీఆర్ తో చర్చిస్తున్నట్టు సమాచారం. రాబోయే రోజుల్లో రాజకీయ పరంగా ఎలాంటి అడుగులు వేయాలి, ఎలాంటి ప్రజా ఉద్యమాలను నిర్మించాలి, మీడియా ముందుకు ఎలాంటి అంశాలను తీసుకెళ్లాలనే అంశాలపై చర్చ జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ దూకుడు తగ్గించాలనే పట్టుదలతో ఉంది.

## రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదు

హైదరాబాద్ : తెలంగాణ జలాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రకు దోచిపెడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఈ ప్రాంతంవాడే తెలంగాణకు ద్రోహం చేస్తున్నాడని కాళోజీ ముందే చెప్పినట్టే... సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెడుతున్నారని అన్నారు. పక్కా పథకం ప్రకారం పోలవరం-నల్లమలసాగర్ కు ఏపీ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ సహకరిస్తోందని ఆరోపించారు. ఇందులో భాగంగానే సుప్రీంకోర్టులో చెల్లని రిట్ పిటిషన్ వేసి, వాపస్ తెచ్చుకున్నారని విమర్శించారు. తొలి నుంచి కూడా గోదావరి నదీ జలాల అక్రమ తరలింపుపై బీఆర్ఎస్ అప్రమత్తం చేస్తూనే ఉందని... అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ అన్నారు. ముల్లు కర్రతో పొడుస్తూ మొద్దు నిద్ర లేపుతున్నా... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పులు చేస్తూనే ఉందని దుయ్యబట్టారు. జలద్రోహం విషయంలో కత్తి చంద్రబాబుదని, పొడిచేది రేవంత్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబు కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదని హరీశ్ అన్నారు. రేవంత్ దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, రాష్ట్ర నీటి హక్కుల కోసం మరో పోరాటం చేస్తామని ప్రకటించారు. తెలంగాణకు జరుగుతున్న దోపిడీపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పటికైనా నోరు విప్పాలని డిమాండ్ చేశారు.

## విద్యాసంస్థల్లో బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్‌ను అందుబాటులో ఉంచాలి'

పాఠశాలల్లో కేవలం శానిటరీ ప్యాడ్స్ అందించడం మాత్రమే కాకుండా, మౌలిక వసతుల విషయంలో కూడా కోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలలో బాలికలు, బాలురకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తెలిపింది. అదేవిధంగా దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. పరిశుభ్రత, భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రాలకు సూచించింది.

ఆదేశాలను పాటించకపోతే గుర్తింపును రద్దు చేసే చర్యలు

ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా ఈ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ప్రైవేటు విద్యాసంస్థలు ఈ ఆదేశాలను పాటించకపోతే వాటి గుర్తింపును రద్దు చేసే చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. బాలికలకు కనీస సదుపాయాలు కల్పించకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని తెలిపింది.

### రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబుదారులుగా నిలబెడతామంటూ!

ఇక ప్రభుత్వాల బాధ్యతలపై కూడా సుప్రీంకోర్టు గట్టిగా స్పందించింది. టాయిలెట్లు, ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించడంలో రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబుదారులుగా నిలబెడతామని స్పష్టం చేసింది. అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేసి, పాఠశాల స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించింది.

## చదువు అనేది గేమ్‌ఛేంజర్ - విదేశాల్లోని వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలి

మొదటి పేజి తరువాయి

ప్రపంచంలో ఉండే వైద్య సాంకేతికత మొత్తాన్ని, అత్యవసర వైద్యం అందించేందుకు వీలుగా ఎయిర్ అంబులెన్స్ లు, డ్రోన్లు అందుబాటులోకి తెస్తామన్నారు. విదేశాల్లో ఉన్న వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలని విజ్ఞప్తి చేశారు. జింకానా తరపున ఎంసీహెచ్ బ్లాక్ ఏర్పాటు చేసినట్లే రాష్ట్రంలోని మిగతా కళాశాలల్లో పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. సంపాదన వల్ల మనిషికి తృప్తి రాదని, ఆ డబ్బును సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం దాగి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పీపీపీ విధానం వల్లే దేశంలోని జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయని అందుకే వైద్య రంగంలో మౌలిక వసతుల కల్పన ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### చదువు అనేది గేమ్‌ఛేంజర్ - విదేశాల్లో ఉన్న వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలి : సీఎం చంద్రబాబు

సంపాదనలో కొంతభాగం సమాజానికి : "ఆర్థిక అసమానతలు తగ్గాలి పేదరికం లేని సమాజం చూడాలి. ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థకు శ్రీకారం చుట్టాలి. పీ4 కార్యక్రమానికి ముందుకు రావాలని అందరినీ కోరుతున్నా. సంపాదనలో కొంతభాగం సమాజానికి



వెచ్చించాలి. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే ప్రథమస్థానంలో భారత్ ఉండాలనేది మనందరి ఆకాంక్ష. స్వర్ణాంధ్ర విజన్ 2047 తయారుచేశాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. "మనం మాత్రమే కాదు, సమాజం కూడా బాగుండాలనేది మన సంస్కృతి. అనేక సేవా కార్యక్రమాలకు ముందుకొచ్చి భారీగా విరాళాలు ఇస్తున్నారు. పిల్లలు ఎంత పెద్దవాళ్లయినా జీవితాంతం ఏ సహాయం కావాలన్నా అందించే సంస్కృతి మనది. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. చైతన్యం పెరిగింది సేవా కార్యక్రమాలకు చాలామంది ముందుకొస్తున్నారు. జన్మభూమి కార్యక్రమానికి పిలుపు ఇవ్వగానే అభివృద్ధికి దోహదం చేశారు. ఆర్థిక అసమానతలు తగ్గితేనే సమాజం బాగుంటుంది. చదువు అనేది గేమ్‌ఛేంజర్ సరైన సమయంలో నిర్ణయాలు ఉండాలి. భారతరత్నకు మారుపేరుగా కలాం నిలిచారు. సాధారణ కుటుంబంలో పుట్టినా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఉన్నత స్థితికి చేరుకుంటారు." - సీఎం చంద్రబాబు ఆరోగ్య రంగాన్ని మెరుగుపర్చేందుకే పీపీపీ : రాష్ట్రంలో వైద్య విద్యను, ఆరోగ్య రంగాన్ని మెరుగుపర్చేందుకే పీపీపీ విధానాన్ని తీసుకువస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గుంటూరు జీజీహెచ్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో సీఎంతో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సత్య కుమార్, జగన్ కేవలం పది శాతం నిధులు ఖర్చు చేసిన మెడికల్ కలేజీలు పూర్తి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రక్షణ రంగంలో కూడా పీపీపీ అమలు చేస్తుంటే వైద్య రంగంలో పీపీపీ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారం పైన వైఎస్సార్సీపీ వితండవాదం చేస్తోందని మండిపడ్డారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, చంద్రబాబు గతంలో హైదరాబాద్ లో జీనో వ్యాలీ, విశాఖలో మెడిటెక్ జోన్ ఏర్పాటు చేయడం వల్లే వైద్య రంగం పురోగతి చెందిందని అన్నారు. గుంటూరు జీజీహెచ్ లో అదనపు బ్లాకుల నిర్మాణానికి తులసి రామ చంద్ర ప్రభు రూ.10 కోట్లు ఇచ్చారని మరి కొందరు దాతలు కూడా అభివృద్ధి కోసం ముందుకు వచ్చారని తెలిపారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా శిలాఫలకాలు వేసిన ప్రాజెక్టులను వైఎస్సార్సీపీ నిలిపివేసిందని కూటమి వచ్చాక వాటన్నింటిని పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

## రాష్ట్రపతి ఇచ్చిన కండువాను రాహుల్ ధరించకపోవడం అగౌరపరచడమే

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా దిబ్రూఘర్ లోని ఖనికర్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. విదేశాల నుంచి వచ్చిన వారితో సహ ప్రముఖులందరూ గౌరవ సూచకంగా కండువాను ధరించారని, కానీ రాహుల్ గాంధీ మాత్రమే అలా చేయడానికి నిరాకరించిన ఏకైక వ్యక్తి అని షా పేర్కొన్నారు. కాంగ్రెస్ ను ఉద్దేశించి షా కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను ఆయుధంగా ఉపయోగించుకుందని ఆరోపించారు. కానీ, బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అసోంలో ఎలాంటి చొరబాట్లు జరగలేదని తెలిపారు. అక్రమంగా భారత్ లోకి ప్రవేశించిన వారిని గుర్తించి వెనక్కి పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా, తుపాకులు, తూటాలు, ఘర్షణలు, మరణాలు తప్ప కాంగ్రెస్ అసోంకు ఏమి ఇచ్చిందని రాహుల్ గాంధీని ప్రశ్నించారు.

### వాగ్దానాలను ఆచరణలోకి తెచ్చి చూపించాం!

ఇదిలా ఉండగా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను అభినందిస్తూ అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం, గత కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా హామీలను కాగితాలకే పరిమితం చేయలేదని, తాము ఇచ్చిన వాగ్దానాలను సమర్థవంతంగా ఆచరణలోకి తీసుకొచ్చిందని షా పేర్కొన్నారు. అసోంను మరింత సమగ్రంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. దిబ్రూఘడ్ లో 250 ఎకరాల్లో విస్తరించి ఉన్న అసోం రెండో శాసనసభ సముదాయానికి పునాది రాయి పడిందన్నారు. అది ఆ ప్రాంతానికి ఒక చారిత్రాత్మక అడుగు అని షా అభివర్ణించారు. అసోం అభివృద్ధికి కాంగ్రెస్ ఏమీ చేయలేదని, కానీ బీజేపీ మాత్రం రాష్ట్ర ప్రగతికి కట్టుబడి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ వర్ధంతి, ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించాం. ఈ రోజు ఇక్కడ సుమారు రూ. 825 కోట్ల విలువైన 5 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం జరిగింది. నేను అసోం ముఖ్యమంత్రికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, 2025 నాటికి అసోంను సమ్మిళిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఆయన గతంలో ప్రకటించారు. అలాగే, దిబ్రూఘడ్ ను అసోం రెండో రాజధానిగా చేస్తామని కూడా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అనేక ప్రకటనలు కేవలం ప్రకటనలుగానే మిగిలిపోవడాన్ని మనమంతా చూశాం. కానీ హిమంత బిశ్వ శర్మ చేసిన వాగ్దానాలను ఆచరించి చూపించారు. ఈ రోజు 250 ఎకరాల విస్తీర్ణంలో అసోం రెండో శాసనసభ సముదాయానికి శంకుస్థాపన జరిగింది. ఈ రోజు నుంచి భారత్ అంతటా ఉన్న దిబ్రూఘడ్ నివాసులందరూ అసోం రాజధాని నివాసులుగా పరిగణలోకి రానున్నారు. దిబ్రూఘడ్ గడ్డ, అసోం



తేయాకును ప్రపంచమంతటా విస్తరించేలా చేసింది. ప్రపంచ వేదికపై భారత్ కు ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది" అని అమిత్ షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అసోం నూతన అసెంబ్లీ భవనానికి శంకుస్థాపన చేయడానికి ముందు, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో అమిత్ షాను సత్కరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల వ్యూహాలను చర్చించడానికి బీజేపీ నాయకులతో షా సమావేశం కానున్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ

మొదటి పేజి తరువాయి

రాజీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత టీటీడీ ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా? అని ప్రశ్నించారు. "సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాలి. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి టీటీడీని మనమంతా కాపాడుకోవాలి" అని బీఆర్ నాయుడు అన్నారు. "పాలు, వెన్న లేకుండా 60 లక్షల కిలోల నెయ్యి ఎలా వచ్చింది? ప్రమాదకరమైన రసాయనాలు వాడారని సిట్ నివేదిక ఇచ్చింది. వాసన వచ్చేందుకు వేశారా మరేదైనా కారణమా తెలియదు. హిందువుల ప్రాణాలు తీసేందుకే వారు రసాయనాలు వాడారు. కల్తీ నెయ్యి కలిపిన లడ్డూలను కోట్లమందికి పంచారు. కల్తీ నెయ్యి వినియోగం వాళ్లు చేసిన మహా పాపం. ఆ కల్తీ నెయ్యితో 20 కోట్ల



లడ్డూలు తయారు చేశారు. అనేక అక్రమాలు చేసి రూ.వేల కోట్లు సంపాదించారు." - బీఆర్ నాయుడు, టీటీడీ ఛైర్మన్ ఆధారాలతో సహా అభియోగపత్రం : వైఎస్సార్సీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నిగ్గు తేల్చింది. దీన్నే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించారని నిర్ధరించింది. తద్వారా కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని పేర్కొంది. 2019 కంటే ముందున్న కఠిన నిబంధనల్ని వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక సడలించడం, అదే అదునుగా కల్తీ నెయ్యి సరఫరా సంస్థలు చొరబడిన తీరును ఆధారాలతో సహా అభియోగపత్రంలో ప్రస్తావించింది. 2019-24 మధ్య టీటీడీకి సరఫరా అయిన నెయ్యి నమూనాల్లో నెయ్యి పరిమాణం చాలా తక్కువగా ఉన్నట్లు గుజరాత్‌లోని ఎన్ డీడీబీ-కాఫ్ ప్రయోగశాల విశ్లేషణలో తేలిందని సిట్ వెల్లడించింది. 'భగవాన్‌పూర్‌లోని భోలేబాబా ఓరోగానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 2019 నుంచి 2024 వరకూ రూ.68 లక్షల 17 వేల కిలోల కల్తీ నెయ్యి తయారు చేశారని సిట్ తెలిపింది. అందులో రూ.59 లక్షల 71 కిలోలను అగ్‌మార్క్ స్పెషల్ గ్రేడ్ ఆవు నెయ్యి ముసుగులో టీటీడీకి సరఫరా చేశారని పేర్కొంది. తద్వారా రూ.234 కోట్ల 51 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని స్పష్టం చేసింది. నెయ్యి వాసనలు వచ్చేందుకు ఈ రసాయనాలు: భోలేబాబా డెయిరీ ప్రతినిధులు, నిందితులైన పొమిల్ జైన్, విపిన్ జైన్‌లు కల్తీ నెయ్యి తయారీ కోసం తమ అనుబంధ సంస్థలైన హర్షా ట్రేడింగ్ కంపెనీ, హర్షా ఫ్రెష్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా కల్తీ నెయ్యి తయారీ కోసం కోల్‌కతాలోని బుడ్జే బుడ్జే రిఫైనరీస్ లిమిటెడ్, ఇతర సంస్థల నుంచి పామ్ కెర్నెల్ ఆయిల్, రిఫైన్డ్ పామాయిల్, రిఫైన్డ్ పామోలిన్ ఆయిల్ కొన్నారు. అరిస్టో కెమికల్స్ నుంచి లాక్టిక్ యాసిడ్, సుగంధ్ ఆయిల్స్ అండ్ కెమికల్స్, శివాన్షి ట్రేడింగ్ కంపెనీ, జీఆర్ ఇంప్లెక్స్ నుంచి ఎసిటిక్ యాసిడ్ ఎస్టర్, మోనోగ్లిసరైడ్స్ వంటి రసాయనాలు సేకరించారు. పొమిల్ జైన్, విపిన్ జైన్ వారి ఉద్యోగులైన మోహన్ రాణా, సంజయ్ చౌహాన్ , ఆశిష్ రోహిలాలతో కలిసి కల్తీ నెయ్యి తయారు చేశారు. పాలు, వెన్న వంటివి సేకరించకుండా పామాయిల్, పామ్ కెర్నెల్ ఆయిల్, పామాలిన్ ఆయిల్ అతి తక్కువ పరిమాణంలో నెయ్యితో కలిపి రసాయనాలు జోడించి ఈ కల్తీ నెయ్యి తయారు చేశారు. ల్యాబ్ పరీక్ష విలువ సర్దుబాటు, నెయ్యి వాసనలు వచ్చేందుకు ఈ రసాయనాలు కలిపారు.

## భారతదేశ బడ్జెట్ చరిత్ర..

మొదటి పేజి తరువాయి

1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు

### బడ్జెట్ చరిత్ర.. ఆసక్తికర విషయాలు

భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు.




ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను (మధ్యంతర బడ్జెట్ సహా..) తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన వ్యక్తిగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డును సొంతం చేసుకున్నారు. 2020 ఫిబ్రవరి 1న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు ఆమె ప్రసంగించారు. చివరకు ఇంకా రెండు పేజీల వివరాలు మిగిలుండగానే నాడు ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. భారత దేశ చరిత్రలో అతి తక్కువ సమయంలో బడ్జెట్ ప్రసంగాన్ని ముగించిన మంత్రిగా హీరూభాయ్ పటేల్ అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 1977లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆయన తన ప్రసంగాన్ని 800 పదాలతోనే ముగించారు. 1999 వరకూ భారత బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటల సమయంలో ఆర్థిక మంత్రులు ప్రవేశపెట్టేవారు. బ్రిటిష్ కాలమానానికి అనుగుణంగా ఇలా చేసేవారు. అయితే, ఈ ఆనవాయితీకి స్వస్తి చెప్పిన అప్పటి ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా బడ్జెట్ ప్రవేశపెట్టే సమయాన్ని ఉదయం 11.00 గంటలకు మార్చారు. ఇక 2017లో ప్రభుత్వం బడ్జెట్ తేదీని ఫిబ్రవరి నెల చివరి నుంచి ఒకటవ తారీఖుకు మార్చింది. మార్చ్ నెలాఖరు నాటికి పార్లమెంటు ఆమోదం పొందేందుకు వీలుగా ఈ మార్పు చేసింది.

## ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. వ్యూహాత్మక ముందడుగు

భారత్, యూరోపియన్ యూనియన్ నడుమ కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అన్ని విధాలా ఘనం.. ఉభయ తారకం. మన ప్రధాని వర్ణించినట్టు ఇది అన్ని ఒప్పందాలకు తల్లి లాంటిదే.. అంతకు మించి ఇరువురికి అత్యవసరమైనది. రెండు దశా బ్దాలుగా పడి ఉన్న ప్రతిపాదన నేడు కార్యరూపం దాల్చడంలో ఇరు వైపులా జరిగిన కృషి అభినందనీయం..

### ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. వ్యూహాత్మక ముందడుగు

భారత్, యూరోపియన్ యూనియన్ నడుమ కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అన్ని విధాలా ఘనం.. ఉభయ తారకం. మన ప్రధాని వర్ణించినట్టు ఇది అన్ని ఒప్పందాలకు తల్లి లాంటిదే.. అంతకు మించి ఇరువురికి అత్యవసరమైనది. రెండు దశా బ్దాలుగా పడి ఉన్న ప్రతిపాదన నేడు కార్యరూపం దాల్చడంలో ఇరు వైపులా జరిగిన కృషి అభినందనీయం.. అమెరికా మిత్ర, శత్రు బేధం చూపించకుండా అందరినీ తన సుంకాల పెంపు తర్జన చూపించిన నేపథ్యంలో ప్రపంచ వాణిజ్యం కుదుపుకి లోనైంది. అందుకు భారత్ గానీ యూరోప్ గానీ మినహాయింపు కాదు.. ఈ స్థితిలో మూలపడి ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలకు బూజు దులిపి క్రియాశీలకం చెయ్యడం అవసరంగా మారింది. నేడు తుది రూపుతో ఖరారైంది. 27 దేశాల యూరోప్ సమాఖ్య భారత్ ఎగుమతులకు మంచి మార్కెట్‌ని చూపెడుతోంది. అలాగే మన దేశానికి అవసరమైన వస్తు సేవల్ని చవకగా అందిస్తుంది. ప్రపంచ జీడీపీలో 25 శాతం కలిగిన ఈ రెండు భాగస్వాములూ తమ తమ సుంకాల్ని దశలవారీగా దాదాపు ఎత్తివేయడం వల్ల లాభం పొందుతాయి.. ఎక్కువ పరిమాణంలో వాణిజ్యం జరిగి ఇతర దేశాలతో స్వేచ్ఛగా, ధైర్యంగా ఒప్పందాలు చేసుకోగల వీలు చిక్కుతుంది. ముఖ్యంగా అమెరికా ఆకస్మిక నిర్ణయాలకు, బెదిరింపులకు లొంగే అవసరం రాదు. తమ దేశీయ ఉత్పత్తిదారులు నష్టపోకుండా జాగ్రత్తలు గైకొని కుదుర్చుకున్న ఈ ఒప్పందం శీఘ్రంగా కార్యరూపం దాల్చాలి. ప్రస్తుతానికి యూరోప్ సమాఖ్య పార్లమెంట్‌లో ఇది ఆమోదం



పొందాల్సి ఉంటుంది. అలాగే మన పార్లమెంట్‌లో కూడా ఆమోదించవలసి ఉంది. ఈ ఏడాది చివరికల్లా ఆమోదాలు పూర్తయ్యి రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం పూర్తి కార్యరూపం దాల్చి, అందివ స్తుందని ఆశిద్దాం.

## మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి తాత్కాలిక రద్దు..

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 30) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసునట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగం అదనపు కలెక్టర్ ని కలిసిన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఫారంఏ అందజేత



**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 30 :** కామారెడ్డి జిల్లా రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ అధికారిక ధృవీకరణ ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన టీపీసీసీ అధ్యక్షుడు జారీ చేసిన ఫారం ఏ పత్రాలను కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అదనపు కలెక్టర్ మధుమోహన్ కి అధికారికంగా అందజేశారు. ఈ ఫారం ఏ సమర్పణతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అధికారికంగా ధృవీకరించబడినట్లు భావిస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పార్టీ గుర్తుపై పోటీ చేసే అభ్యర్థులకు ఇది అత్యంత కీలక పత్రంగా నిలుస్తుంది.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన పోటీని ఇవ్వడానికి సమగ్రంగా సిద్ధమైందని, ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు ప్రజల ఆశలను నెరవేర్చేలా కృషి చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## అమ్మవార్లను దర్శించుకున్న వేముల మహేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు



**అక్షర విజేత : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (జనవరి 30) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్ళపల్లి గ్రామాల మధ్యన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరను బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కిక్కిరిసిన జనసందోహం మధ్య మహేందర్ గౌడ్ అమ్మవార్లను దర్శించుకుని, మొక్కులను సమర్పించారు. అనంతరం తన పెద్ద కుమార్తె వేముల అనుప్రియ అమ్మవార్లకు ఇష్టమైన నిలువెత్తు బంగారంను దేవతలకు సమర్పించారు. ఈ క్రమంలో ఆయన జాతరలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. సమ్మక్క-సారలమ్మ తల్లులు వారిని నమ్ముకున్న భక్తులకు కష్టాల చీకట్లను తరిమి కొట్టి, వారిని చల్లగా చూసేందుకు చల్లని పున్నమి వెన్నెల కాంతుల నడుమ మినీ మేడారం గద్దెలపై ఆసీనులైనారన్నారు. ఆ తల్లుల దీవెనలతో ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి, సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆ దేవతలను వేడుకున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు.

## 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జెర్కొని మమత రాజు నామినేషన్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బి.ఆర్.ఎస్ పార్టీ నుండి 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మమత జెర్కొని రాజు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా 5వ వార్డు కౌన్సిలర్ గా నన్ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకొని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కేశంపేట గ్రామంలో సివిల్ రైట్స్ అలాగే కుష్టి వ్యాధి నివారణ ప్రతిజ్ఞ



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి ;** ఈరోజు కేశంపేట గ్రామంలో సివిల్ రైట్స్, కుష్టు వ్యాధి నివారణ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ , ఎమ్మార్వో లక్ష్మీదేవి ,ఎంపీడీవో ఆలీ కీర్తన,పంచాయతీ కార్యదర్శి ఎస్ అరవింద కుమార్ , గ్రామ జిపిఓ , అసిస్టెంట్ విఆర్వో అచ్యుతా రెడ్డి, ఆర్ఐ పోలీస్ సిబ్బంది అలాగే గ్రామ ప్రజలు పలస వెంకటయ్య గౌడ్ , బండారి మాసయ్య, మద్రి కాశీం , బంకల నరసింహ , బంకల రామస్వామి , దేవని బాలస్వామి , గ్రామ ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## మహాత్మా గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 30 :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్య సాధనకు నాయకత్వం వహించి, సత్యం, న్యాయం, సమానత్వం, గ్రామ స్వరాజ్యం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహానీయుడని కొనియాడారు పేదలు, గ్రామీణ ప్రజల అభ్యున్నతే గాంధీజీ కల అని గుర్తుచేశారు గాంధీజీ ఆశయాలకు ప్రతీకగా తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యంజీ ఈజీఏ ద్వారా గ్రామీణ పేదలకు ఏడాదికి కనీసం 100 రోజుల ఉపాధి హామీ కల్పించి, వారి జీవన భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ధారించిందన్నారు.. ఈ చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని తెలిపారు.అయితే గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టం వీబీజీ రామ్‌జీను తక్షణమే రద్దు






చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు యశీఎంనర్ఈజీఏ వంటి ప్రజా అనుకూల చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 1962 పశు సంచార అంబులెన్స్ వనపర్తి జిల్లాలో పశుసంవర్ధకానికి అసలైన ప్రాణహిత సేవ

**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి ;** వనపర్తి జిల్లాలో రైతుల ఆవశ్యకతలను క్షణాల్లో గుర్తించి, వారి పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు 1962 పశు సంచార అంబులెన్స్ సేవ కీలక పాత్ర పోషిస్తోంది. జీవనోపాధి కోసం పూర్తిగా పశువులపైనే ఆధారపడే కుటుంబాలకు ఈ సేవ నిజమైన ఆశాజ్యోతి. అత్యవసర పరిస్థితుల్లో గ్రామాలకు ప్రత్యక్షంగా వెళ్లి చికిత్స అందించే ఈ మొబైల్ వెటర్నరీ సేవ, అనేక పశువుల ప్రాణాలను రక్షించి, రైతులకు నమ్మకాన్ని కల్పిస్తోంది. జిల్లా మేనేజర్ మెహబూబ్ గారి సమగ్ర పర్యవేక్షణలో సేవా ప్రమాణాలు మరింత బలపడుతున్నాయి : వనపర్తి జిల్లా మేనేజర్ శ్రీ మెహబూబ్ గారు 1962 పశు సంచార అంబులెన్స్ సేవ మరింత వ్యవస్థీకృతంగా, వేగవంతంగా, సమర్థవంతంగా పనిచేసేందుకు అంబులెన్స్ కదలికలు, కేసుల పరిశీలన, స్టాఫ్ సహకారం వలన ప్రతి గ్రామానికి చేరుతూ, ప్రతి కేసు సమయానికి అటెండ్ అవుతూ, జిల్లాలో అన్ని మండలాల్లో సేవలు నిరంతరం అందేలా చూస్తున్నారు. సమయానికి స్పందన -- రైతుల నష్టాలను తగ్గించిన జీవనాధార సేవ : పశువులలో అనారోగ్యం, ప్రసవ సమస్యలు లేదా అత్యవసర చికిత్స అవసరం వచ్చినప్పుడు 1962 కి కాల్ చేస్తే, అంబులెన్స్ తక్షణమే గ్రామానికి చేరి సేవలు అందిస్తోంది. ఈ వేగవంతమైన స్పందన రైతులు ఎదుర్కొనే ఆర్థిక నష్టాలను గణనీయంగా తగ్గించింది. ఒక పశువును కాపాడటం అంటే ఒక కుటుంబం ఆర్థికంగా దృఢపడినట్లే ఈ భావనతో జిల్లా టీమ్ అంకితభావంతో పనిచేస్తోంది. పూర్తిస్థాయి వెటర్నరీ సామగ్రితో వైద్యసేవ : అంబులెన్స్ లో అత్యవసర వెటర్నరీ పరికరాలు, శస్త్రచికిత్స కిట్స్, ఇంజెక్షన్లు, ఫస్ట్-ఎయిడ్ మెటీరియల్, ప్రసవ సమస్యల పరిష్కార పరికరాలు అందుబాటులో ఉన్నాయి. రోజుకు డజన్ల కొద్దీ కేసులు రైతుల హృదయాలను గెలుచుకున్న సేవ :



వనపర్తి జిల్లాలో 1962 అంబులెన్స్ రోజుకు చాలా కేసులు సగటున హ్యాండిల్ చేస్తోంది. ముఖ్యంగా రుతుపవన కాలంలో లేదా వ్యాధులు ఎక్కువగా వ్యాపించే సమయంలో ఈ సేవ యొక్క ప్రాముఖ్యత మరింత పెరుగుతోంది. త్వరితగతిన చేరుకుని, ప్రేమతో పశువులను



చూసే డాక్టర్స్ మరియు స్టాఫ్ వల్ల రైతులు ఈ సేవపై అపారమైన విశ్వాసాన్ని పెంచుకున్నారు. 1962 -- పశువులను కాపాడుతూ, రైతుల కుటుంబాలను బలోపేతం చేస్తున్న సేవ : వనపర్తి జిల్లాలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంలో 1962 అంబులెన్స్ కీలక శక్తిగా నిలుస్తోంది. పశువులు ఆరోగ్యంగా ఉంటే రైతుల కుటుంబాలు సురక్షితం, ఆర్థికంగా బలంగా ఉంటాయి. ఈ సర్వీసు అందుకు ప్రతిరోజూ శ్రమిస్తోంది.

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె హరిత



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ లోని రూమ్ నెం 13 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ మీడియా సర్టిఫికేషన్



అండ్ మానిటరింగ్ సెల్ ఎం.సీ.ఎం.సీ ను జిల్లా కలెక్టర్ కె హరిత రాజ్యస మండలాధికారి లోకేశ్వర్ రావు తో కలిసి శుక్రవారం ప్రారంభించారు మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయం ను లెక్కించాలని సూచించారు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు ఈ s ర్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వై సంపత్ కుమార్ కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీలకు నామినేషన్ కార్యక్రమం పాల్గొన్న

### ముఖ్యఅతిథిగా హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 30 :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఘనంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ జోరుగా సాగింది ఈ సందర్భంగా ఈరోజు బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో పోటీ చేయబోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.. ఈ నామినేషన్ మహోత్సవానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది అభ్యర్థులతో కలిసి బిచ్కుంద పార్టీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతీ కార్యకర్త పని చేయాలని, సర్పంచ్ ఎన్నికల్లో ఏ విధంగా అయితే సత్తా చాటామో, అంతకు రెట్టింపు ఉత్సాహంతో అత్యధిక మెజారిటీ రాబట్టి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి అని పిలుపునిచ్చారు.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లాలని, అదేవిధంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మనం చేపట్టిన పనుల



## మినీ మేడారం జాతరలో టాపిక్ సమస్య నియంత్రించడంలో ఎస్సై పాత్ర కీలకం..



**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( జనవరి 30) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్ళపల్లి గ్రామాల మధ్యన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న జాతర నిర్వహణలో మొగుళ్లపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఈనెల 28 నుంచి ప్రారంభమైన జాతర ఉత్సవాలను సజావుగా జరిగేలా..చర్యలను చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా భక్తులు శ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకునే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి జాతరలో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా, అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కాగా జాతరకు విచ్చేసిన భక్తులు జాతర ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జెలమోని మాదవి రవీందర్ నామినేషన్





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నుండి 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జెలమోని మాదవి రవీందర్ శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా 6వ వార్డు కౌన్సిలర్ గా నన్ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకొని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, కప్పరి చందు, పాలకూర ఐల్లేష్ గౌడ్, ఎండి.సల్మాన్, అజూభాయ్, మస్తాన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ టీ-పౌడర్ ను పట్టుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీస్ అధికారులు



**అక్షర విజేత: హన్మకొండ/గూడెప్పాడ్ :** హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ సెంటర్ కు సమీపంలో గల ఎంఎం. మార్ట్ లో గురువారం రోజు వరంగల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు పోలీసులతో పాటు తనిఖీలు చేసినారు. ఈ కార్యక్రమంలో దాదాపు 40 కిలోల నకిలీ టీ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి మౌనిక నకిలీ టీ పౌడర్ ను ఎలా గుర్తించాలో డెమో చేసి చూపించినారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీ.ఐ. రంజిత్ రావు శాయంపేట ఎస్సై పరమేశ్వర్ దామెర ఎస్సై కొంక అశోక్ లు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఫిబ్రవరి 12 న జరగనున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును డిఇఓ కార్యక్రమంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులను భాగస్వాములు కావాలని కోరారు. సామ్రాజ్యవాద బహుల జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకువచ్చిన లేబర్ కోర్స్ కార్మికులు పోరాడు సాధించుకున్న అన్ని హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను హరించడాన్నీ ఎంజిఎన్ఆర్ఇజిపి చట్టాన్ని కొనసాగించాలని, విత్తన సవరణ బిల్లును ఉపసంహరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన అన్నింటిని ప్రభుత్వమే కొనసాగించాలని, ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని, సమ్మెహక్కును సంఘం పెట్టుకునే హక్కును పోరాడే హక్కును చట్టబద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక రైతు కూలీ ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించాలని ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లి లో పౌర హక్కుల దినోత్సవం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ పరిధిలోని అస్మత్‌పేట్ ఎస్సీ బస్తీలో వీకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బాలానగర్ మండలం, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలో జరిగింది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగమణి ఆధ్వర్యంలో రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, వాటి సద్వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఎస్సి, ఎస్టి మరియు గిరిజన వర్గాలపై ఎవరైనా దూషణలు చేయడం, ఇబ్బందులు కలిగించడం వంటి ఘటనలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఈ వర్గాల రక్షణ కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా మహిళలు పాల్గొని తమ సమస్యలను అధికారుల ముందు ఉంచారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళా పింఛన్లు, గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రాత్రి వేళల్లో చౌరస్తాల్లో గంజాయి వినియోగదారుల ఆగడాలు వంటి సమస్యలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగమణి, అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ భాష, బస్తీ అధ్యక్షులు గడ్డం నర్సింగరావు, కార్యదర్శి బుర్రి యాదగిరి, కుమ్మరి దేవేందర్, కుమార్, రాజు గౌడ్, పద్మలత, పద్మక్క తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**అక్షర విజేత: నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు సత్యం అహింసా మార్గంలో దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితోపాటు తదితర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# కరత్వాడ గ్రామపంచాయతీలో సివిల్ రైట్స్ డే గ్రామ సభ

**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలకేంద్రంలోని కరత్వాడ గ్రామపంచాయతీలో పౌరహక్కుల (సివిల్ రైట్స్ డే) దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్‌రావు అధ్యక్షతన, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మన దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని తెలిపారు. జాతి, కులం, మతం, లింగం లేదా పుట్టిన ప్రదేశం ఆధారంగా ఎలాంటి వివక్ష చూపకూడదని, చట్టం ముందు అందరూ సమానులనే భావనతో జీవించడమే పౌరహక్కుల సారాంశమని వివరించారు. అనంతరం హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది కుష్ఠ రోగ నివారణ దినోత్సవం సందర్భంగా కుష్ఠ రోగం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో కుష్ఠ రోగ నివారణ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ద్యాగాల గంగారాణి, పంచాయతీ కార్యదర్శి సమ్రిన్ సుల్తానా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, రెవెన్యూ సిబ్బంది కృష్ణ, ఏఎన్ఎం శశికళ, ఎంఎల్‌హెచ్‌పి సాయి కృష్ణ, వార్డు సభ్యులు ద్యాగాల వెంకటరమణ, దేశం భీమాలింగు, మాజీ కోఆప్షన్ సభ్యులు ద్యాగాల గంగయ్య, ఆశ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కులవివక్షగా చూస్తే కఠిన చర్యలు ఉంటాయి ఎమ్మార్వో కిరణ్



**అక్షర విజేత: నారాయణఖేడ్ :** సిర్గాపూర్ మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవన్లో ప్రజలతో కలిసి ఎమ్మార్వో కిరణ్ అలాగే స్థానిక ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా కుల వివక్ష లేకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం హక్కుల ప్రకారం అందరు సమానంగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఎటువంటి అంటరానితనం లేదా కులవివక్ష ఉండకుండా చూసుకోవాలని కులవివక్షతో ఎవరైనా విమర్శించిన హేళన చేసి మాట్లాడిన రాజ్యాంగం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంపీఓ బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి నవీన్,వార్డెన్ రవి,వార్డు మెంబర్లు నర్సింలు, లింగం, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు ఉన్నారు.

# డెడ్రాలో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామపంచాయతీలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బజార్ హత్నూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు బ్యాంక్ నియమ నిబంధనలు, డ్వాక్రా మహిళా సంఘాల పొదుపుపై ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియం వివరాలు, రైతుల క్రాప్ లోన్లు, ఎల్‌టీ లోన్లు, గోల్డ్ లోన్లు, గృహ రుణాలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే కాలజాత బృందం ద్వారా బ్యాంకింగ్ చట్టాలు, పాలసీల ప్రాధాన్యత, మోసాల వల్ల కలిగే నష్టాలపై ప్రదర్శనల రూపంలో వివరించారు. సైబర్ క్రైమ్, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం. రాజ్‌కుమార్ విలువైన సూచనలు చేశారు.



ఈ కార్యక్రమంలో డెడ్రా గ్రామ సర్పంచ్ కుడుమేత విజయ, గ్రామ పటేల్ కుడుమత లింగు, బ్యాంక్ సబ్‌ఆర్డినేటర్ ఏ. నరేష్, కాలజాత బృందం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలుపించాలి



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల ;** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే సిపిఎం ను మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదరించి సిపిఎం బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో 2,13 వార్డులలో సిపిఎం అభ్యర్థులు బొచ్చు విజయ, బొచ్చు సుమలత నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..పరకాల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడం కోసం సిపిఎం వాడ వాడల సర్వేలు నిర్వహించిందని, వెలుగులోకి వచ్చిన సమస్యలను పరిష్కరించడం కోసం ఆందోళన, పోరాట కార్యక్రమాలు నిర్వహించిందని, సమస్యలను పరిష్కరించాలని ఎన్నోసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు అందజేసిందని, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యన ఉండి అనునిత్యం పనిచేస్తారని, సిపిఎం పోటీ చేస్తున్న వార్డులో ప్రజలు ఆదరించి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. తిరుపతి, పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, రాజు, పూల లు పాల్గొన్నారు.

# రక్షణ బాట నిలయంలో అక్షర విజేత క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని రక్షణ బాట నిలయం ప్రాంగణంలో అక్షర విజేత క్యాలెండర్‌ను ఎస్ఐ సంజయ్ కుమార్, ఎస్‌బి మెస్రం ఆకాశ్, పోలీస్ కానిస్టేబుల్, జామిందర్, వారితో అక్షర విజేత క్యాలెండర్ ను ఆవిష్కరిశీచారు కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు అక్షర విజేత, టెకం దేవరావు జిల్లా బ్యూరో, పవర్ రఘునాథ్ బోథ్ నియోజకవర్గం , మెస్రం ప్రకాశ్ మండల ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డిలి





**అక్షర విజేత నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు దిశ నిర్దేశం చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి గతంలో మనం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గురించి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి ప్రజలకు అర్థం అయ్యేవిధంగా వివరించి చెప్పాలని. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.


# పట్టపగలే తాళం వేసిన ఇంట్లో దొంగతనం

ఎనిమిదిన్నర తులాల బంగారం,లక్ష రూపాయలు నగదు,10 తులాల వెండి



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి ;** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలోని పట్టపగలే మండల కేంద్రంలో దొంగతనం జరిగిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. స్థానికులు, ఇంటి యజమాని గాజుల జమ్ములు తెలిపిన వివరాల మేరకు ఉదయం పని నిమిత్తం పొలం దగ్గరికి వెళ్లిన తర్వాత మధ్యాహ్నం ఇంటి తాళం పగలకొట్టి ఇంట్లో ఉన్న ఎనిమిదిన్నర తులాల బంగారం, ఒక లక్ష రూపాయలు పది నుంచి 15 తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు ఇంటి యజమాని గాజుల జమ్ములు తెలిపారు. ఆయన స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ మేడం వచ్చి పరిశీలిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బుద్ధారం గండి చెక్ డాం లో మృతదేహం




**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని బుద్ధారం గండి చెక్ డాం లో గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం మధ్యాహ్నం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బుద్ధారం గండి చెక్ డ్యామ్ లో పారుతున్న అలుగు మీద బోరుబొక్కల పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అడ్డగుట్ట ప్రజల సమస్యలపై డీసీపీకి వినతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అడ్డగుట్ట డివిజన్ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కె. మూర్తి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అడ్డగుట్ట డివిజన్ మొత్తం లాలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చేర్చడం వల్ల ప్రజలు 3 కి.మీ ప్రయాణించాల్సి వస్తోందని, రవాణా మరియు కనీస వసతులు లేవని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటామని డీసీపీ హామీ ఇచ్చారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మోహీద్ పటేల్ నామినేషన్ దాఖలు ...



**అక్షర విజేత: నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపాలిటీ 12వ వార్డు నుంచి ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మోహిద్ పటేల్ తన నామినేషను దాఖలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గతంలోనూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేశానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తనను 12వ వార్డు కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డు మరియు మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, 12వ వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లిలో ఘన నివాళులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ పరిధిలోని హెచ్‌ఏఎల్ పార్కులో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి వారి ఆధ్వర్యంలో స్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గందె శంకర్, అశోక్ గుప్తా, ఎలుకంటి పూర్ణచందర్, శ్రీనివాస్ గుప్తా, శ్యాంసుందర్, రామకృష్ణ, హరిబాబు, ఓం ప్రకాష్, నాగిశెట్టి, రాంబాబు, పిట్ల రాజు, బాల్రాజ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, అశోక్, శ్రీశైలం చారి, గణేష్, దేవేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకున్నారు





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని వ్యవసాయ కళాశాలలో షహీద్ దివాస్ కార్యక్రమని విద్యార్థి విభాగ అధికారి డా జి. మంజులత ప్రొఫసర్ మరియు హెడ్ - సేద్య విభాగం కార్యక్రమాన్ని ప్రారంభించి, భారత స్వాతంత్ర పోరాటం లో అమర వీరులు చేసిన త్యాగలను స్మరించుకుంటూ, మరియు వివరిస్తు, 2 నిముషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా సుధాన్ను కస్బె, డా అనిత, డా సునీల్ కుమార్, అనీల్ కుమార్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, 3వ సంవత్సర విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశిని తిరుపతి గౌడ్ అంతిమ యాత్రలో వేముల మహేందర్ గౌడ్



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 30) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దేశిని తిరుపతి గౌడ్ అంతిమ యాత్రలో స్థానిక సర్పంచ్ వైనాల ధనలక్ష్మి-రమేష్ దంపతులతో కలిసి శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన తిరుపతి గౌడ్ కుటుంబ సభ్యులను మహేందర్ గౌడ్ పరామర్శించి, ఓదార్చారు. మృతి చెందిన తిరుపతి గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి గౌడ్ దహన సంస్కారాలను గ్రామ సర్పంచ్ వైనాల ధనలక్ష్మి-రమేష్ దంపతులు దగ్గరుండి చేశారు.

## ఎస్ టి యు పోరుబాట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం





**అక్షర విజేత . దేవరపల్లి :** ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షన్ సిబ్బందికి ప్రభుత్వం నుంచి రావలసిన డి ఏ బకాయిలు మరియు పిఆర్సి కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ఎస్ టి యు టీచర్స్ యూనియన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయానికి దేవరపల్లి మండల ఎస్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ శ్రీకృష్ణ, మండల ఎస్టీయూ అధ్యక్షులు కాటం బాబు ప్రధాన కార్యదర్శి సిరిసిట్టి ఈశ్వరరావు ఆర్థిక కార్యదర్శి షేక్ బాషా మహిళా కార్యదర్శి ప్రేమకుమారిజిల్లా అదనపు కార్యదర్శి కిరణ్ కుమార్ ఉపాధ్యక్షులు పంపన ధనలక్ష్మి ఉపాధ్యక్షులు రాంప్రసాద్ కార్యదర్శి శివ ప్రసాదు మురళీకృష్ణ పిల్లి అబ్బులు తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విడిచి టిఆర్ఎస్ కి వలసలు..!




**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణంలో పలువురు కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలపై విరుక్తి చెంది టిఆర్ఎస్ లో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందని, అందుకే నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ మరింత బలపడుతుందని అయన అన్నారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరడం జరిగింది. వారితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన బొచ్చు సతీష్, దంద్ర వెంకట్, ఒంటేరు బాబురావు, కోగిల సుధాకర్ తదితరులు కూడా బిఆర్ఎస్ లో చేరారు. చేరిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత . దేవరపల్లి :** దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయము నందు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కె.వి.కె.దుర్గారావు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో సిహెచ్ నాగార్జునారావు డిప్యూటీ ఎంపీడీవో కె.వి సత్యనారాయణ ఆఫీస్ సూపర్నెంట్ శాంతి. వార్డు సభ్యులు పి. రాంగోపాల్ ఎనర్జీ ఎస్ సిబ్బంది. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి







### నేటి నుండి గంగాపూర్ జాతర ప్రారంభం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపురి వాగు ఒడిన వెలసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర నేటి నుండి మూడు రోజులపాటు జరుగును ప్రతి సంవత్సరం భాగశుద్ధ పౌర్ణమి రోజు అనగా ఫిబ్రవరి 1 తేదీన స్వామివారి రథోత్సవం ఎంతో వైభవంగా జరుగుతుంది ఆరోజు సాక్షాత్తు తిరుపతిలోని ఏడుకొండల వెంకటేశ్వర స్వామి స్వయంగా వచ్చి గంగాపురి వెంకటేశ్వర స్వామి ఆలయ ములో కొలువు తీరుతాడని భక్తుల నమ్మకం ముందు రోజు స్వామివారి కల్యాణ మహోత్సవం ఎంతో కనుల పండుగగా జరుగుతున్నది భక్తులు శనివారం రోజు ప్రత్యేకంగా కుంకుమార్చన చేసి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ఆనందోత్సవల మధ్య గడుపుతారు. అనంతరం అన్నదానం చేస్తారు రథసప్తమి రోజు అనగా ఆదివారం భక్తులు తండోపతండాలుగా ఉదయం నుండే వచ్చి ముడుపులు చెల్లించుకుని స్వామివారిని దర్శించుకుంటారు మొక్కలు తీర్చుకుంటారు ఈ జాతరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండే కాకుండా అదిలాబాద్ మంచిర్యాల్ నిర్మల్ జిల్లా నుండి భక్తులు ప్రత్యేకంగా మొక్కులు తీసుకోవడానికి వస్తారు అదేవిధంగా మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు రావడం విశేషం గంగాపురి జాతర కు మరో తిరుపతిగా పేరుపొందింది జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా ఎస్పీ నికితాపం ఆధ్వర్యంలో రెబ్బెన సిఐ సంజయ్ కుమార్ ఎస్సై వెంకటకృష్ణలు భారీ బందోబస్తులు ఏర్పాటు చేశారు ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బెల్లంపల్లి నుండి ఆసిఫాబాద్ నుండి బస్సులను నడుపుతున్నారు మెడికల్ క్యాంపు వారు అత్యవసర పరిస్థితుల కోసం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు

## బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పౌర హక్కుల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా డీవీఎంసీ సభ్యుడు మెస్రం జంగు బాపూ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు పౌర హక్కుల చట్టం అమలుకు సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉన్నాడన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న వివక్షను పూర్తిగా రూపుమాపాలంటే ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొనాలంటే ప్రజలందరూ కుల, మత, వర్గభేదాలను పక్కనబెట్టి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో మాట్లాడుతూ, ప్రతి పౌరుడి మధ్య ప్రేమ, ఆప్యాయత, సోదరభావం ఉండాలని అన్నారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా, చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా జీవించాలన్నారు. పౌర హక్కుల చట్టాలు బలహీన వర్గాల రక్షణ కోసమే రూపొందించబడ్డాయని, వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని వివరించారు. అలాగే, పౌర హక్కుల చట్టాల ఉల్లంఘన జరిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు న్యాయం కల్పించేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బజార్ గ్రామ సర్పంచ్ సాయన్న, పీఏసీఎస్ డైరెక్టర్ వినీల్, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పౌర హక్కులపై అవగాహన పొందారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా మల్కాజిగిరిలో అవగాహన ర్యాలీ







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం--జనవరి 2026 సందర్భంగా శుక్రవారం హీరో మోటోకార్ప్ సంస్థ, మల్కాజిగిరి పోలీసుల సహకారంతో విక్టోరియా మెమోరియల్ హైస్కూల్ (అనాథ విద్యార్థుల పాఠశాల)లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు రోడ్డు భద్రత ర్యాలీ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విక్టోరియా మెమోరియల్ హైస్కూల్ నుంచి ప్రిన్సిపాల్ సి.హెచ్. నరసింహ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ లక్ష్మీ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పోలీసుల తరపున ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. అర్జున్, ఎస్ఐ సంతోష్, ఎస్ఐ నర్సింహారావు, ఏఎస్ఐ సోమనాథ్, టిటిఐ సిబ్బంది హాజరయ్యారు. హీరో మోటోకార్ప్ తరపున రోడ్ సేఫ్టీ మేనేజర్ సాదిక్ సాగర్, సేఫ్టీ ఇన్‌స్ట్రక్టర్ ప్రవీణ్ పున్నా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతపై మార్గదర్శకాలు అందించారు.

## అరకు చలి ఫెస్ట్ గిరిజన సంస్కృతిని ప్రపంచానికి చాటే అద్భుత వేదిక

### అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్

### జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**అక్షర విజేత అరకులోయ :** ప్రకృతి రమణీయతకు నెలవైన అరకులోయలో అరకు చలి ఫెస్ట్' వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ అరకులోయలోని పైనరీ వంటి ప్రాంతాలు పర్యాటకులకు ఒక కల లాంటి అనుభూతిని అందిస్తాయని కొనియాడారు.ఈ ప్రాంతంలోని పైనరీ చెట్లు 40 నుండి 50 ఏళ్ల నాటివని, ఇటువంటి సహజ సిద్ధమైన అడవిని సృష్టించడం సామాన్యం కాదని వారు పేర్కొన్నారు.మన గిరిజన సంప్రదాయాలను,ఇక్కడి జీవనశైలిని పర్యాటకులకు పరిచయం చేయడానికి ఈ 'చలి ఫెస్ట్' ఒక గొప్ప అవకాశమని అభివర్ణించారు.ఇలాంటి ఉత్సవాల ద్వారా స్థానిక సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,ఇందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని వివరించారు.పర్యాటక ప్రాంతాలను అనుసంధానించేలా గత ఏడాది కాలంలోనే దాదాపు రూ.100 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు.పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక ప్రేమతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేశారని తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమం కింద 1000 కోట్లతో ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు.ప్రకృతిని సంరక్షిస్తూనే పర్యాటక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పకడ్బందీ యాక్షన్ ప్లాన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంలో జరుగుతున్న ఈ వేడుకలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త బాటలు వేస్తాయన్నారు. పర్యాటకుల కోసం త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్ అందుబాటులోకి రానుందన్నారు. అరకులోని అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు,కొత్తగా నిర్మించిన రోడ్లు, ఉదయాన్నే కురిసే పొగమంచు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నయని ఆయన అన్నారు.విశాఖపట్నం నుండి కేవలం రెండు గంటల ప్రయాణంతో ఈ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చేరుకోవచ్చు అని,యువతకు స్ఫూర్తి 'సే నో టు డ్రగ్స్' జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహిస్తూ సైక్లింగ్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నమన్నారు. రుచికరమైన ఆహారం పొందేందుకు వీలుగా రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయన్నారు. అరకులో పర్యావరణాన్ని కాపాడుతూ,పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్న డి.ఎఫ్.ఓ,అటవీ శాఖ బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఇకపై అరకు సందర్శన కేవలం ఫోటోలు తీసుకోవడానికే పరిమితం కాకుండా,ఒక మధురమైన బస అనుభూతిని అందించే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మారబోతోందని ఆనందం వ్యక్తం చేశారు.శుక్రవారం అరకు ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 09.00 గంటలకు లోతేరు జంక్షన్ నుండి అరకు పైనరీ వరకు నిర్వహించిన సైక్లింగ్ కార్యక్రమాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ జండా ఊపి ప్రారంభించారు.ఈ సైక్లింగ్ కార్యక్రమం గంజాయి నిర్మూలన నినాదంతో కొనసాగింది.అరుకు సైక్లింగ్ 2026 పోటీలలో పాల్గొన్నవారు 42 మంది, గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందజేశారు. విశాఖపట్నంకి చెందిన కె. వంశీ కిరణ్ మొదటి స్థానం కైవసం చేసుకొని రూ 25 వేల రూపాయలు,ఎన్ అఖిలేష్ ద్వితీయ స్థానంలో కైవసం చేసుకొని రూ.15 వేలు,జి.శ్యాం మనోహర్ తృతీయ స్థానం రూ.10 వేల నగదు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ అరకు ఫెస్టివల్ లో మోస్ట్ వెల్కమ్. ఈరోజు మన ఈ సైకిల్ ర్యాలీలో ముఖ్యమైన విశాఖపట్నం నుండే కాకుండా ఇతర ప్రాంతం నుండి వచ్చిన వాళ్ళు పాల్గొని చేసి ఈ సే నో టు డ్రగ్స్ క్యాంపెయిన్ మనకి గతంలో ఈ వన్ అండ్ హాఫ్ ఇయర్ నుండి జరుగుతున్న పనిని ఒక స్టేట్ లెవల్ ప్లాట్‌ఫార్మ్‌లో ఈ రోజు మనకి ప్రెసెంట్ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అతిథులు సే నో టు డ్రగ్స్ టీ-షర్ట్స్ ని విడుదల చేశారు.కార్యక్రమంలో విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ ఈ అరకు ఫెస్ట్ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,గంజాయి రహిత అరకుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలన్నారు.అలాగే అరకులోయలో ఎక్కువ పర్యాటక ప్రదేశాలు ఉండడం వల్ల అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని ప్లాస్టిక్ వినియోగం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో అతిథులు గిరిజన నృత్యం చేయడం కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఒక ఉత్సాహం చోటు చేసుకుంది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపుజ, డిఎస్పి అభిషేక్, సహాయకలెక్టర్ సాహిత్,ఇంచార్జ్ డిఎఫ్ఓ కె. ఉమామహేశ్వరి, ఆర్డిఓ ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా ఈ. వెంకటేశం బాధ్యతలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ కార్యదర్శిగా ఈ. వెంకటేశం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన కార్యదర్శి వెంకన్న నల్గొండ జిల్లా మిర్యాలగూడ మార్కెట్‌కు బదిలీ కావడంతో, ఆ స్థానంలో మిర్యాలగూడ నుంచే వెంకటేశం బోయినపల్లి మార్కెట్‌కు నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ, మిర్యాలగూడ మార్కెట్ అభివృద్ధికి కృషి చేసినట్లే బోయినపల్లి మార్కెట్ అభివృద్ధికి కూడా కట్టుబడి పనిచేస్తానన్నారు. మార్కెట్‌లో రైతులు, కార్మికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

# మేడారం సమ్మక్క - సారలమ్మకు బంగారాన్ని సమర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (జనవరి 30) :** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతరలో భాగంగా శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు- పద్మ(గణపురం మాజీ జడ్పీటీసీ) దంపతులు వనదేవతలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తన బరువుకు సమానంగా 71 కేజీల బంగారం(బెల్లం)ను వనదేవతలకు నైవేద్యంగా సమర్పించారు.గిరిజన సంప్రదాయం ప్రకారం బెల్లాన్ని బంగారంలా భావించి సమర్పించడం మేడారం జాతరలో ముఖ్యమైన ఆచారమని,శ్రీ సమ్మక్క - సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.





**గట్టమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు..**

మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ తల్లుల దర్శనం కన్నా ముందు ఎమ్మెల్యే దంపతులు ములుగు పట్టణానికి సమీపంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు అధికారులు, పూజారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. మేడారం గిరిజన జాతరకు వెళ్లే భక్తులకు గట్టమ్మ ఆలయం గేట్ వే ఆఫ్ మేడారం గా ప్రసిద్ధి చెందింది. కమలాపూర్ శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న శ్రీ సమ్మక్క - సారలమ్మ మినీ మేడారం జాతరలో ఎమ్మెల్యే దంపతులిద్దరూ పాల్గొని, వన దేవతలను దర్శించుకుని మొక్కులను చెల్లించారు. కాగా, జాతర కమిటీ నిర్వాహకులు మరియు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. కమలాపూర్ శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# గాంధీ పేరును రూపుమాపాలనే బీజేపీ కుట్ర చేస్తుంది

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహాత్మా గాంధీ పేరును రూపుమాపాలనే బీజేపీ కుట్ర చేస్తుందని డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆరోపించారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తుల్లో మహాత్మా గాంధీ కీలకపాత్ర పోషించారని శాంతి, అహింస అనే మార్గం పై బ్రిటిష్ వారిని గడగడలడించిన వ్యక్తి అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948 లో కొందరు దుష్టశక్తులు గాంధీని హత్య చేయడం జరిగిందని, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని నమ్మిన వ్యక్తి గాంధీ అని అన్నారు. 2004లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రాజశేఖర్ రెడ్డి తెలంగాణలో పర్యటించినప్పుడు చాలామంది వలసలు వెళుతున్నారని వలసలను ఆపడానికి వంద రోజులు ఉపాధి హామీ పనిని ప్రారంభించడం జరిగిందని,?మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. దీనికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టారని 100 రోజుల పనిని సంవత్సరంలో ఎప్పుడైనా గ్రామ సభలో సర్పంచ్ సమక్షంలో గ్రామ ప్రజలే నిర్ణయించుకునే స్వేచ్ఛను అందించడం జరిగిందని, ప్రస్తుతం బిజెపి గాంధీ వింటేనే భయపడుతూ గాంధీ పేరును మార్చాలనే కుట్రతో ఉపాధి హామీ పని పేరును మారుస్తూ జీ రామ్ జీ అని పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని చెప్తున్నారని అందులో 70 రోజులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని మిగతా 50 రోజులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని బిజెపి చెప్తుందని దీనివల్ల అన్ని రాష్ట్రాలపై అధిక భారం పడుతుందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పని 100 రోజుల భారాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించిందని నగేష్ రెడ్డి తెలిపారు. రాబోయే 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానిగా మళ్లీ ఉపాధి హామీ పనిని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఘన్ రాజ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, డిచ్ పల్లి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు వాసు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, నగర మైనారిటీ అధ్యక్షులు ఎజాస్, మార్కెట్ కమిటీ సభ్యులు ఈసా, స్వప్న, బంటు బలరాం, సలీం, నూర్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



# చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ ను సన్మానించిన ఆపరేషన్ స్మైల్ బృందం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సంపూర్ణను నిజామాబాద్ ఆపరేషన్ స్మైల్ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం నిజామాబాద్ ఆపరేషన్ స్మైల్ బృందం నిజామాబాద్ రోడ్లపై తిరుగుతున్న ఇద్దరు బల కార్మికులను పట్టుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. దీంతో చైల్డ్ కమిటీ వారు పట్టుబడ్డ బాల కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అనంతరం సావిత్రిబాయి పూలే అవార్డుతో ఆపరేషన్ స్మైల్ బృందం వారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సంపూర్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేశ్వర్, పోలీస్ కానిస్టేబుల్ రాములు, బలరాం, సుజాత, కోఆర్డినేటర్ మధుసూదన్, చైల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 50వ డివిజన్ అభ్యర్థిగా ఎడ్ల బాలకృష్ణ నామినేషన్ దాఖలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 50వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా ఎడ్ల బాలకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం శివాజినగర్ జోన్ కార్యాలయంలో ఎడ్ల బాలకృష్ణ నామినేషన్ వేశారు. గత 30 సంవత్సరాలుగా బాలకృష్ణ బీజేపీ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి పార్టీకి సేవలందిస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఎస్సీ సెల్ మోర్చ అధ్యక్షులుగా పని చేస్తున్నారు. గతంలో రెండు పర్యాయాలు బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డారు. ప్రస్తుతం 50వ డివిజన్ టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నిజమైన కార్యకర్తకే బీజేపీ టికెట్ ఇవ్వాలని కోరారు.

# అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మొక్కులు తీర్చుకొని,తల్లుల దీవెనలు భక్తులకు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమ్మక్క - సారలమ్మ తల్లులు ఆశీస్సులతో పరకాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మరింతగా అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మ ను దర్శించుకున్న రిపోర్టర్ రామచంద్రం



**అక్షర విజేత గజ్వేల్ :** ఆదివాసీల అతిపెద్ద పండుగ అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రాజాపేట మండలం లోని కుర్రారం గ్రామంలోని చిన్న మేడారం జాతర సందర్భంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రామచంద్రం కుటుంబ సమేతంగా శుక్రవారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని అమ్మవార్లకు బెల్లం తులాభారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర గిరిజన సంస్కృతి, ఆచారాలకు ప్రతీకగా నిలిచిందని, దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా విశేష ఖ్యాతి పొందిందని పేర్కొన్నారు. అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నట్లు చెప్పారు.

# హెలికాప్టర్.. పెరామోటింగ్ రైడ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**అక్షర విజేత అరకులో య :** అరకు ఫెస్టు వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.ఆకాశ వీధిలో విహరించాలనుకునే వారి కోసం హెలికాప్టర్ రైడ్ తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం చొంపి వద్ద హెలికాప్టర్ రైడ్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.జిల్లా కలెక్టర్,సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ,సహాయ కలెక్టర్,రెవెన్యూ డివిజనల్ అధికారి హెలికాప్టర్‌లో విహరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్ రైడ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.దీనికోసం ఒక్కొక్కరికి రూ.4000 అలాగే పెరమోటింగ్ ఒక్కొక్కరికి రూ. 2500/బి గా నిర్ణయించామని,ఆఫ్‌లైన్ టికెట్ల ద్వారా ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు.



# ఆదరించండి-అవకాశం ఇవ్వండి..

## నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రజనీకాంత్




**అక్షర విజేత :నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీని ఆదరించాలని కౌన్సిలర్ గా బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటి 4వ వార్డ్ కౌన్సిలర్ గా బిజెపి అభ్యర్థిగా ఈ రోజు నామినేషన్ దాఖలు చేశారు . బిజెపి పార్టీలో ఉంటూ ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల్లో ఉంటూ సేవ చేస్తూ.. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గా, వివిధ క్షేత్రాలలో చురుకుగా ఉంటూ బిజెపి పార్టీ కార్యక్రమాలు చేసి రాష్ట్రస్థాయిలో కూడా పనిచేశామన్నారు. 4 వవార్డ్ ఓటరు దేవుళ్ళ మీద నమ్మకంతో ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో పోటు చేస్తున్నానని తనపై నమ్మకం ఉంచి ప్రజలందరూ బిజెపి పార్టీని కమలం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. కేంద్రంలో మోడీ ప్రభుత్వ మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులను కేటాయిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశిని తిరుపతి గౌడ్ అంతిమ యాత్రలో వేముల మహేందర్ గౌడ్



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 30) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దేశిని తిరుపతి గౌడ్ అంతిమ యాత్రలో స్థానిక సర్పంచ్ వైనాల ధనలక్ష్మి-రమేష్ దంపతులతో కలిసి శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన తిరుపతి గౌడ్ కుటుంబ సభ్యులను మహేందర్ గౌడ్ పరామర్శించి, ఓదార్చారు. మృతి చెందిన తిరుపతి గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి గౌడ్ దహన సంస్కారాలను గ్రామ సర్పంచ్ వైనాల ధనలక్ష్మి-రమేష్ దంపతులు దగ్గరుండి చేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆర్థిక చేయుత ఫౌండేషన్

## ఏసిఎఫ్ ఫౌండర్ దుబ్బాసి రమేశ్,అధ్యక్షులు పోయిల రమేశ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం భర్త గంగమొల్ల నర్సింహాచారి చనిపోవడంతో అనాథగా మిగిలిన గంగమొల్ల లక్ష్మీ కి శుక్రవారం రోజు ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కిలోల సన్నబియ్యం,5లీటర్ల మంచి నూనె మరియు 10రకాల నిత్యవసర సరుకులు మరియు 3000 రూపాయల నగదును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలు,నిరుపేదలు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వారికి మా ఆర్థిక చేయూత ఫౌండేషన్ తరుపున సహాయం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏసిఎఫ్ ఫౌండర్ దుబ్బాసి రమేశ్,అధ్యక్షులు పోయిల రమేశ్, ఉపాధ్యక్షులు మస్కూరి స్వామి,ఎముడాల రాజు,కాళిదాస్,నర్సింలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన కోట ఐలయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ శుక్రవారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితోపాటు సీనియర్ నాయకులు బేతి నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, ఎడెల్లి మల్లేష్,మేకచెవుల కర్ణాకర్,వార్డు సభ్యులు చిన్నబోయిన మల్లేష్,నీరుడి రాజు,తాడూరి లక్ష్మణ్,శ్రీనివాస్,కొండనోళ్ళ కర్ణాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న మహిళ



**అక్షరవిజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( జనవరి 30) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన నిర్వహిస్తున్న జాతరలో జమ్మికుంటకు చెందిన ఒక మహిళ పర్స్ తో పాటు 5 వేల రూపాయలను పోగొట్టుకుంది. పోగొట్టుకున్న పర్సు మరో మహిళకు దొరికింది. దీంతో ఆ మహిళ దొరికిన పర్సు తో పాటు 5 వేల రూపాయలను జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డికి అప్పగించింది. దొరికిన పర్స్ తో పాటు 5 వేల రూపాయలను అప్పగించి మానవత్వాన్ని చాటుకున్న ఆ మహిళను మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చదువు జయపాల్ రెడ్డి, చదువు మహిపాల్ రెడ్డి, వడ్జె ఆనంద్ రావు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మల్సాని నర్సింగరావు, బండారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణ 18వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగురి కరుణ నామినేషన్..!



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో శుక్రవారం రోజున పరకాల మున్సిపల్ 18వ వార్డులో రేగురి కరుణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కరుణ గలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరము పోరాడుతామని అన్నారు. పరకాల గడ్డపై 22 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అన్ని వార్డులలో గెలిచి చైర్మన్ పదవి చేజిక్కించుకొని బీఆర్ఎస్ జండా ఎగరవేయడమే ధ్యేయంగా పోటీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి , ఏకు శుభాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి.!

ఎమ్మార్వో కమలాద్రి చారి!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడోత్సవాలు అటహాసంగా ప్రారంభమయ్యాయి ఈ క్రీడలను శివంపేట మండల ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, ఎంఈఓ బుచ్చ నాయక్, స్థానిక సర్పంచ్ కుమ్మరి హేమవతి ఆంజనేయులు, మరియు నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి క్రీడలను ప్రారంభించారు. మండలంలోని కస్టర్లు శివంపేట్, గోమారం దొంతి పిలుట్ల రత్నాపూర్ క్లస్టర్ల క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటిరోజు జరిగిన క్రీడల్లో వాలీబాల్ బాలుర విభాగంలో దొంతి గ్రామం విద్యార్థులు ప్రథమ స్థానం నిలిచారు. ద్వితీయ స్థానంలో గోమారం విద్యార్థులు విజయం సాధించారు. బాలికల విభాగంలో గోమారం ప్రథమ స్థానాన్ని కైవాసం చేసుకుంది. ఖో ఖో క్రీడల్లో బాలుర విభాగంలో శివంపేట ప్రథమ స్థానం సాధించింది. పిల్లుట్ల ద్వితీయ స్థానం కైవాసం చేసుకుంది బాలికల విభాగంలో గోమారం ప్రథమ స్థానం. కొంతన్ పల్లి ద్వితీయ స్థానం కైవాసం చేసుకున్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు అతిథులుగా విచ్చేసిన శివంపేట మండల ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి ఎంఈఓ బుచ్చా నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రొఫెసర్ కోదండరాం పర్యటన





**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక శ్రీ శ్రీ సర్కిల్లోని కింజా స్టీల్ డోర్స్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ సమ్మక్క సారక్క గద్దెనెక్కిన సందర్భంలో శు భాకాంక్షలు తెలియజేస్తూ సమ్మక్క సారలక్క అభివృద్ధిలో మంత్రి సీతక్క ఆ పరిసర ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రారంభంలో శిలాఫలకాలు వేసిన నాటి ప్రాజెక్టులను మొండికుంట వాగు రి ఎస్టిమేషన్ వేసి వెంటనే కార్యక్రమాలను జలయజ్ఞంలో మంజూరైన ప్రాజెక్టును గత పాలకులు నిర్లక్ష్యం చేయడంలో ఇబ్బందిగా మారింది అంతేకాకుండా వాజేడు మండలం మారుమూల గ్రామం 1975లో నిర్మించిన రెండు వేల ఎకరాలకు గొల్ల వాగు ప్రాజెక్టును నిర్మాణ లోపాన్ని సవరించి వాజేడు మండలానికి త్రాగునీరు సాగునీరు అందించే ఈ రెండు ప్రాజెక్టులను సత్వర నిర్మాణాన్ని చేయుటకు గట్టి ప్రయత్నం చేయాలని అలాగే వెంకటాపురంలోని పాలెం వాగును నిర్దేశించిన ప్రాజెక్టును నీరు అందనందన రైతులు ఇబ్బంది పడుతున్నారని దానిని నిర్దేశిత పదివేల ఎకరాలకు నీరు అందించినందుకు మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని 2008 జూన్లో ఇచ్చిన గత ప్రభుత్వం ఆర్టీ నెంబర్ 1076 ను సత్వరం అమలు చేయాలని కోరారు అలాగే ఆంధ్రాలో కలిపిన 5 పంచాయితీలను భద్రాచలం దుమ్ముగూడెం మధ్య గల పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని డిసెంబర్ రెండో వారం లో సీఎం ను మా పార్టీ తరపున కలిసి వాటిపైన సత్వర చర్య తీసుకోవాలని కోరుతామని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో టీజెయస్ పార్టీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు టీఎన్జీవో నాయకులు రంగరాజన్,గుర్రాల నాగేంద్రావు, భాస్కరరావు, టీజెయస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జింగిపల్లి రవి, టౌన్ నాయకులు దేవుళ్ళ నాగేశ్వరరావు, సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

# కుకటి రాజన్న ఉపాధ్యాయుడి ఉదారత



**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్ :** సాత్నల, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మాంగుర్ల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కుకటి రాజన్న బడి అభివృద్ధి కోసం 10 వేల రూపాయలు ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ కు అందజేసి తన ఉదారత స్వభావాన్ని చాటినారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతు పాఠశాల ఉపాధ్యాయుడు కూకటి రాజన్న మాంగుర్ల పాఠశాల అభివృద్ధికి, గోడలపై బొమ్మలు, అక్షరాలు, జాతీయ నాయకుల చిత్రాలు పెయింటింగ్స్ కోసం 10 వేల రూపాయలను అందజేశారు అని అన్నారు. గత సంవత్సరం కూడా గణతంత్ర దినోత్సవ రోజున పది వేల రూపాయలను ఇవ్వటం జరిగింది అని అన్నారు. మాంగుర్ల గ్రామ యువకులు ఇచ్చిన 21 వేలు, రాజన్న ఉపాధ్యాయుడి అందజేసిన పది వేలతో కలిపి స్టేజ్ నిర్మించటం జరిగింది అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం పాఠశాల అభివృద్ధికై, విద్యార్థుల సౌకర్యర్థం ఆర్థికంగా చెదోడు వాదోడు ఉండటం తన సేవ నిరతికి అభినందనలు అని అన్నారు. స్వచ్ఛందంగా ఉపాధ్యాయుడు రాజన్న అభివృద్ధికి తోడు పడటం గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడ లక్మణ్ , ఉప సర్పంచ్ మునాఫ్ , గ్రామ పెద్దలు ,ఉపాధ్యాయులు సతీష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పెన్నిధి...సీఎంఆర్ఎఫ్

## సీఎంఆర్అఫ్ చెక్కులను పంపిణీచేసిన సర్పంచ్ పావణి నరేందర్ గౌడ్



**అక్షరవిజేత, పాపన్నపేట :** పేదలకు పెన్నిధి సీఎంఆర్ఎఫ్ అని పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావణి నరేందర్ గౌడ్ అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పాపన్నపేటలో బాధితులకు శు క్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. పాపన్నపేట గ్రామానికి చెందిన బెస్త శివయ్య, సుంకరి అశోక్ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం లాంటిదని పేర్కొన్నారు. వివిధ ఆస్పత్రుల్లో అనారోగ్య కారణాలతో చికిత్సలు చేసుకున్న బాధితులకు దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాల బాధితులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థికంగా ఆదుకోవడం, పేదలకు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపేట్ నరేందర్ గౌడ్, మూశెట్టి కిష్టయ్య, దోసని సంగమేశ్వర్, సుంకర్ శివయ్య, ఎండి ఖలీమ్, గులాం దస్తగిరి, కుర్తివాడ సత్యా గౌడ్, వల్లందేశి శ్రీనివాస్, కుమ్మరి పోచయ్య, కర్రోల సామెల్ తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి సిఐటియు




**అక్షర విజేత, దుండిగల్ :-** ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు.సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం నుంచి చౌరస్తా వరకు మున్సిపల్ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం--2025, వీబీజీ--రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడుల అనుమతులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలు లేని దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని, కార్మికులను నిరాయుధులను చేసి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలుతో సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు.ట్రేడ్ యూనియన్ చట్టం--1926 ప్రకారం కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును ఈ లేబర్ కోడ్స్ హరించేస్తున్నాయని, నిరసనలు, సమ్మెలు చేసే హక్కులపై ఉక్కుపాదం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.లేబర్ కోడ్స్ పూర్తిగా రద్దయ్యే వరకు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, పాలక వర్గానికి సమ్మె ద్వారానే సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ బాచుపల్లి మండల కోశాధికారి ఎన్.ఎల్లమ్మ, సభ్యులు టి.శీను, కె.లక్ష్మి, సిఐటియు నాయకులు ఎస్.బిక్షపతి, ఎన్.పోచమ్మ, ఎస్.పోచమ్మ, కె.జగన్, శ్రీను, హెచ్.కళ, హనుమంతు, మౌనిక, నర్సింహ, దీపక్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కుష్టు వ్యాధి మందులతో పూర్తిగా నయమవుతుంది

కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దు

మహాత్మాగాంధీ మార్గదర్శకాలు పాటించడమే

వారికిచ్చే ఘన నివాళి

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో

పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం :** కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయనకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా, నా జీవితమే ఒక సందేశమని మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, వివక్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటివేసినప్పుడు, సత్యానికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం, సమాజంలో వివక్ష తొలగించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవాలందించారన్నారు. కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితులను వివక్షకు గురిచేయవద్దని కలెక్టర్ అన్నారు. మందులతో పూర్తిగా నయమయ్యే జబ్బని, కుష్టు రోగులకు సహాయంగా నిలవాలని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడినప్పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాధిగ్రస్థుల ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. అనుమానిత ప్రతిఒక్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు. కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళాలన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి టు తలపునూరు వెళ్లే రహదారి.!



ప్రమాదాలకు మలుపు దారి..!!

సర్పంచ్ల కాలంలోనైనా రోడ్డు మరమ్మతులు జరిగేనా

తలుపునూరు రోడ వామ్మో..!! అనే విధంగా ప్రయాణికులు

రేవల్లి మండల కేంద్రమై సంవత్సరాలు గడుస్తున్న కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు

చినుకు పడితే చిత్తడి.. రాకపోకలు బందు...

గత ప్రభుత్వం మాట దేవుడెరుగు ఈ ప్రభుత్వమైనా రోడ్లు వేస్తారా?

**అక్షర విజేత రేవల్లి, గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రమాదాలకు మార్గదర్శకంగా మారింది. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన ఎవరో ఒకరు రోడ్డు వేస్తారులే అనుకునే జనాలకు అది కేవలం ఆలోచన విధంగానే ఉండిపోయింది. రేవల్లి మండల కేంద్రమై సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కనీసం బస్ సౌకర్యం కూడా లేదు అంటే ఆ గ్రామం కి ఎన్ని ఇబ్బందులు ఉన్నాయో అధికారులు ఆలోచించాల్సిన విషయం ఉందని గ్రామస్తులు తమ యొక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలం నుండి సర్పంచులు లేక గ్రామాల అభివృద్ధి సరిగ్గా లేదని ఆరోపణలు ఉన్నాయి ఇప్పుడు సర్పంచులు వచ్చారు కనీసం వీళ్ళ ఆధ్వర్యంలోనైనా రోడ్లు వేయిస్తారు అని ఆశతో ఇరు గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వానకాలం వచ్చింది అంటే ఇక్కడికి రోడ్డు మార్గం మొత్తం రాకపోకలు బందు అనే నిబంధన మొదటిసారిగా రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామానికి వర్తిస్తుంది. చిన్న చిన్న గుంతలు కంకర తేలి ప్రమాదకరంగా మారాయి వానాకాలం వచ్చిందంటే చాలు ఆ చిన్న గుంతలో నీరుమల్లుకొని అసలు అది చిన్న గుంతన లేదా పెద్ద గుంతల అనే తెలియక నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయానికి, బ్యాంకు పనులకు, ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర పరిస్థితిలో రావాలి అంటే కనీసం బస్సు లేదా ప్రైవేట్ వాహనాల సౌకర్యం కూడా లేదు గత ప్రభుత్వాలు చేసినదో చేయలేదు దేవుడు ఎరుగు కనీసం ఈ ప్రభుత్వము అయినా తమకు సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేసి ప్రమాదాల భారి నుంచి మమ్మల్ని రక్షించాలని ఇరు గ్రామస్తులు కోరుతున్నారు

# గంగాపూర్ జాతర విధి నిర్వహణ లో ప్రతి పోలీస్ అధికారి







సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్

జాతరకు 282 మంది పోలీస్ అధికారులు

సిబ్బంది తో పటిష్ట పోలీసు బందోబస్తు

**అక్షర విజేత ఆదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో నిర్వహించనున్న గంగాపూర్ జాతర సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ సూచించారు ఈ సందర్భంగా గంగాపూర్‌లో పోలీస్ అధికారులు సిబ్బందితో ప్రత్యేక డ్యూటీ సమావేశం బ్రీఫింగ్ నిర్వహించి మాట్లాడారు జాతరకు భారీగా భక్తులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలని ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలు పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనుమానాస్పద వ్యక్తులు వస్తువులపై నిఘా పెంచాలని అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని కేటాయించిన విధులలో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు గంగాపూర్ జాతరను శాంతియుతంగా సురక్షితంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు ఈ జాతర కు 282 మంది పోలీస్ అధికారులు సిబ్బంది తో పటిష్ట పోలీస్ బందోబస్తు నియమిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వాహీదుద్దీన్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ రెబ్బెన సిఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ వాంకిడి సీఐ సత్యనారాయణ ఆర్ ఐ అంజన్న తీర్యాని ఎస్ ఐ వెంకటేష్ ఇతర ఎస్సైలు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# జగదాంబ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ సూరారం డివిజన్ శివాలయ నగర్‌లోని శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవాలయం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి కృపా కటాక్షాలు, సంపూర్ణ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఫిరోజ్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవాలయ కమిటీ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పవర్‌తో పాటు సభ్యులు వి. లక్ష్మణ్ పవార్, ప్రసాద్ నాయక్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి.!

మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు!!



**అక్షర విజేత,శివంపేట :** వన దేవతలు సమ్మక్క, సారాలమ్మ తల్లి దీవెనలతో మెదక్ జిల్లా ప్రాంత ప్రజలంతా సుఖసంతోషాలతో సల్లగుండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డిఅన్నారు. చిన్నగొట్టిముక్కుల శివారులో చాకరిమెట్ల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీసమ్మక్క సారక్క తల్లిని నిర్వాహకులు నర్సిములు దంపతులతో కలిసి శుక్రవారం ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో రైతులంతా పాడి పంటలతో ఆనందంగా ఉండాలని వేడుకుంటున్నట్లు ఆయన అన్నారు. అనంతరం జాతర నిర్వాహకులు నర్సిములు దంపతులు అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో చిన్నగొట్టిముక్కుల సర్పంచ్ నారాయణరావు,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, గొల్ల చంద్రకళ శ్రీశైలం,బోల్ల బిక్షపతి,మర్రి మహేందర్ రెడ్డి,టిక్యా దేవమ్మగూడ సర్పంచ్ తేజస్విని రాజేందర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాష దేశవ్యాప్త ఐక్యతకు ప్రతీక

జాతీయభాష హిందీతో జాతీయత నిర్మాణం

విద్య సముదాయాల ఉన్నత ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్



**అక్షరవిజేత,రాయికల్ :** జాతీయభాష హిందీ ద్వారా విద్యార్థులలో జాతీయభావాలు పెంపొందుతాయని, దేశభక్తి కలిగిన ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తాట్లావాయి విద్యా సముదాయాల ఉన్నత ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు. జడ్పీహెచ్ఎస్ తాట్లావాయి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన హిందీ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందీ భాష దేశవ్యాప్త ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, భిన్న భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశాన్ని ఒక్కటిగా కట్టిపడేసే శక్తి హిందీకి ఉందని పేర్కొన్నారు. ఆరవ, ఏడవ తరగతి విద్యార్థులకు హిందీ వర్ణమాల, గుణితాలు పటిష్టంగా నేర్పి, వారు ఎనిమిదో, తొమ్మిదో, పదవ తరగతులకు వచ్చేసరికి హిందీని స్పష్టంగా చదివే స్థాయికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇది విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా జాతీయ చైతన్యాన్ని బలపరుస్తుందని తెలిపారు. జాతీయభాష అభివృద్ధి బాధ్యత ప్రతి హిందీ ఉపాధ్యాయుడిపైనే ఉందని, అందరూ సమిష్టిగా కృషి చేసి హిందీ భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు చేరువ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, రీసోర్స్ పర్సన్స్ వసంతరావు, సయీద్ పాషా, సి.ఆర్.పి నూతికట్ల సత్యనారాయణ, రాపర్తి నర్సయ్య, మ్యాకల శంకరయ్య, మోర నరహరి, జంగిలి రాజేశం, నారాయణ, కూరగాయల సురేష్, గంగాధర్, రమేష్, మల్లేషం, యశోద, సదా లక్ష్మీ, ధనలక్ష్మి, స్వప్న, పద్మజా, సుజాత తదితరులు పాల్గొన్నారు.ఓయూలో పోస్టల్ ఉద్యోగుల ఆందోళన

## శివంపేటలో శుక్రవారం పునస్కరించుకొని

# సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని సంతోషిమాత అమ్మవారి కి పంచామృతాలు, పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం పూజలు చేశామని పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు భక్తులు పలు విధ ద్రవ్యాలు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ధూప, దీపం, పండ్లు, ఫలాలు నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీవ్రత ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మౌలిక హక్కులు, పౌరుల కర్తవ్యాలపై

# ప్రజలకు అధికారులు విస్తృతంగా అవగాహన



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అబ్దుల్లాపూర్ మెట్ గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. సివిల్ రైట్స్ డే నోట్స్ లో పొందుపరిచిన అంశాలైన పౌర హక్కులు, సమానత్వం, న్యాయం, వివక్ష నిర్మూలన, రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు, పౌరుల కర్తవ్యాలపై ప్రజలకు అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఎస్.సి కాలనీ నివాసితులకు తమ హక్కులు తెలుసుకొని, వాటిని రక్షించుకోవాల్సిన అవసరం, ప్రభుత్వం ద్వారా అందించబడుతున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణ అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరై, అధికారులు ఇచ్చిన సమాచారాన్ని ఆసక్తితో వినడం జరిగింది.

## ఇంటి పెద్దదిక్కు చనిపోవడంతో పదివేల

# రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాలనీవాసులు



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీకి చెందిన పెద్ద బాలస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు కుటుంబానికి పెద్దదిక్కు ఆయనే కావడంతో ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు రామ్ నగర్ కాలనీ యూత్ ముందుకి వచ్చారు. శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు తక్షణ ఆర్థిక సాయం గా పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎటువంటి ఇబ్బంది అయినా రామనగర్ యూత్, అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు

# గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి








**అక్షర విజేత. దేవరపల్లి :** గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో సిహెచ్ నాగార్జున్ రావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల పనితీరును సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగార్జునారావు. వైస్ ఎంపీపీలు కే అరుణ. ఎస్ సుబ్బారావు. ఆఫీస్ సూపరింటెంట్ శాంతి. వివిధ శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు. ఎంపీటీసీలు. పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మేడారం సమ్మక్క సారలమ్మకు 71 కేజీల బంగారాన్ని సమర్పించిన







భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలం:తెలంగాణ కుంభమేళాగా పిలవబడే ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతరలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ(గణపురం మాజీ జడ్పీటీసీ) దంపతులు వనదేవతలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తన బరువుకు సమానంగా 71 కేజీల బంగారం(బెల్లం)ను వనదేవతలకు నైవేద్యంగా సమర్పించారు.గిరిజన సంప్రదాయం ప్రకారం బెల్లాన్ని బంగారంలా భావించి సమర్పించడం మేడారం జాతరలో ముఖ్యమైన ఆచారమని శ్రీ సమ్మక్క - సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ తల్లుల దర్శనం కన్నా ముందు ఎమ్మెల్యే దంపతులు ములుగు పట్టణానికి సమీపంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు అధికారులు, పూజారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. మేడారం గిరిజన జాతరకు వెళ్లే భక్తులకు గట్టమ్మ ఆలయం గేట్ వే ఆఫ్ మేడారం గా ప్రసిద్ధి చెందింది.కమలాపూర్ శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేదంపతులుభూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న శ్రీ సమ్మక్క - సారలమ్మ మినీ మేడారం జాతరలో ఎమ్మెల్యే దంపతులిద్దరూ పాల్గొని, వన దేవతలను దర్శించుకుని మొక్కులను చెల్లించారు. కాగా, జాతర కమిటీ నిర్వాహకులు మరియు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. కమలాపూర్ శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# తెలంగాణ వ్యాప్తంగా టెన్త్ టాపర్లకు శ్రీరామ్ లైఫ్ నగదు బహుమతులు!

బ్రాంచ్ మేనేజర్ రవి!!





**అక్షర విజేత,శివంపేట :** తెలంగాణ అంతట పదవతరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తమవంతు చేయూత అందిస్తుందని సుచిత్ర (తూప్రాన్) బ్రాంచ్ మేనేజర్ రవి అన్నారు. తెలంగాణలోని ప్రసిద్ధి గాంచిన భీమాసంస్థ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆదేశాల మేరకు శివ్వంపేట మండలం చెంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగి అభిలాష ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మేనేజర్ రవి మాట్లాడుతూ విద్య అభివృద్ధికి తమ సంస్థ కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో తమ ప్రతిభను కనబరుస్తూ టాపర్ గా నిలిచిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా 2.2 కోట్ల నగదు బహుమతులను అందించనున్నారు రాష్ట్రస్థాయిలో పదవ తరగతిలో మొదటి స్థానం సంపాదించిన టాపర్ కి 5 లక్షల రూపాయల నగదు బహుమతి అందజేస్తున్నాం అని రెండవ స్థానాన్ని రెండవ స్థానాన్ని పొందిన వారికి 3 లక్షల రూపాయల బహుమతి అందజేయటమే కాకుండా ప్రతి జిల్లా టాపర్ కు రెండు లక్షలు తెలంగాణలోని 119 నియోజకవర్గంలోని ప్రతి నియోజకవర్గ టాపర్ కు లక్ష రూపాయలు ప్రతి మండలంలోని మొదటి స్థానంలో నిలిచిన ప్రతి విద్యార్థికి 10,000 నాకు గదు బహుమతి అందజేయడం జరుగుతుందని తెలంగాణలోని విద్యార్థులు బాగా చదవండి విజేతలుగా నిలవండి అనే మీద నినాదంతో తెలంగాణ మొత్తం తమ సంస్థ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహిస్తూ నగదు బహుమతులను అందించమన్నారని దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి తమ ప్రతిభను కనబరచాలన్నారు పదవ తరగతి చదివిన ప్రతి విద్యార్థి చదువు మధ్యలో మానకొండ ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు ఈ కార్యక్రమంలో చెంది హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ ఉద్యోగి అభిలాష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు కరపత్రాలను పంపిణీ చేశారు

# ఓయూలో పోస్టల్ ఉద్యోగుల ఆందోళన

సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్



**అక్షర విజేత దిశ, సికింద్రాబాద్ :** పోస్ట్‌మెన్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంఎటీఎస్) ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. నగరంలోని వివిధ పోస్టాఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది శుక్రవారం ఓయూ పోస్టాఫీసుకు తరలి వచ్చి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్, భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్ రీజియన్ కార్యాలయం ముందు ఈ నిరసన చేపట్టారు. నగర వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ, పోస్టాఫీసుల్లో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యం, కూర్చునే వసతి వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా పని భారం పెరిగిందని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లీవ్, ఖాళీ పోస్ట్‌మెన్, ఎంఎటీఎస్ పోస్టులకు సబ్స్టిట్యూట్లను నియమించాలని కోరారు. ఇప్పటికే పనిచేస్తున్న సబ్స్టిట్యూట్లకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని తెలిపారు. డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం పని సమయాలను అమలు చేయాలని, ఆదివారం సెలవు రోజైనా బలవంతంగా పని చేయించడం ఆపాలని మండిపడ్డారు. పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే తెలంగాణ వ్యాప్తంగా 1000 మంది ఉద్యోగులతో కలిసి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీజేసీఏ నాయకులు ఎం. మధుసూదన్ రావు, కృష్ణ, షేక్ లాల్ మియా, మొహమ్మద్, వై. ప్రసాద్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

# 76.వ గాంధీ వర్ధంతి వేడుకలు



**అక్షరవిజేత, దేవరకొండ :** వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉదయం గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ బజార్లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి కార్యదర్శులు బెల్దే రవీందర్, బెజవాడ మల్లీశ్వరి కోశాధికారులు పందిరి వెంకన్న, ఆలంపల్లి శిరీష డిస్టిక్ మెంబర్స్ నీల సంజీవ, ఆలంపల్లి పద్మ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ కోశాధికారి పానుగంటి మల్లయ్య కర్నాటి పురుషోత్తం గార్లపాటి శ్రీనివాసులు గోవిందు శైలజ, సముద్రాల సహదేవ్, గార్లపాటి శ్రీనివాసరావు లకుమారపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆశీర్వాదం ఉండాలి

కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

5వ వార్డ్ కు నామినేషన్ దాఖలు చేసిన వి స్రవంతి శ్యామ్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు కొత్రేపల్లి గ్రామానికి చెందిన వి స్రవంతి శ్యామ్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీ స్రవంతి శ్యామ్ రెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. 5వ వార్డుకు చెందిన ప్రజలు కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ముగిసిన నామినేషన్ ల పర్వం.

24 వార్డుల గాను 191 నామినేషన్ లు దాఖలు.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో శుక్రవారం మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ లకు చివరి రోజు కావడంతో మున్సిపాలిటీ కార్యాలయం మొత్తం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులతో సందడి తో కనిపించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో మూడు రోజులుగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 24 వార్డుల గాను 191 నామినేషన్ లు దాఖలు చేశారు. ప్రధాన జాతీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలు సైతం నామినేషన్ లు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, జనసేన, బిఎస్పి అభ్యర్థులు దాఖలు చేశారు. అత్యధికంగా దాఖలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, స్వతంత్రులు నామినేషన్ లు దాఖలు చేశారు.

## బిచ్కుంద మున్సిపల్ లో

# ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పర్వం

మున్సిపాలిటీకి 140 నామినేషన్లు దాఖలు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిశాయి. బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో మొత్తం వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 140 మంది నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారంతో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ హయ్యూమ్, డిప్యూటీ తహసిల్దార్ భరత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

## అహింసా మార్గమే మనకు ఆదర్శం





**అక్షరవిజేత, దేవరకొండ :** కొండ మల్లేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నెలశీటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అయిన మహాత్మా గాంధీ అహింస, సత్యం శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని, భారత స్వతంత్ర పోరాటంలో అగ్రభాగాన నిలిచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మహాత్మా జాతిపిత గా పిలవబడే ఆయన సేవలు భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తం చేశాయని గుర్తుచేశారు. 1948 జనవరి 30న ఆయన పరమపదించినా, ఆయన ఆశయాలు నేటికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీలా లక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నరేందర్, మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కరుణాకర్, వాసవి క్లబ్ సెక్రటరీ మారం వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి నీరజ, కోశాధికారి రమ పాల్గొన్నారు. అలాగే యువజన సంఘం నాయకులు విజయ్, శ్రీకాంత్ మరియు సభ్యులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, నగేష్, స్వప్న, హేమ, లలిత, రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రాయికల్ పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్లు ప్రక్రియ పూర్తి

**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పురపాలక సంఘ రెండవ సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో ముగిసింది రాయికల్ పట్టణంలో 12 మున్సిపల్ వార్డులు ఉన్నాయి ఈ వార్డులకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు 74, నామినేషన్లు దాఖలు చేసినవి 100 అందులో బీజేపీ 18, కాంగ్రెస్ 26, టిఆర్ఎస్ 19, జనసేన 6, స్వతంత్రులు 5. ఈ నామినేషన్ల ప్రక్రియ మూడు రోజులు సజావుగా జరిగిందని అధికారులు తెలిపారు.




# సమస్త ఆదివాసి పర్దన్ సమాజానికి హీరా సుక్క జయంతి వేడుకలు జరుపు కోవాలని పిలుపు



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్డు ఆదివాసి భవనంలో తేదీ 1/02/2026 రోజున మండల మరియు జిల్లా స్థాయి,లో హీరా సుక్క జయంతి వేడుకలు జరుపుకోవాలని ఆదివాసి పర్దన్ సేవ సంఘం ఆదిలాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఉయికే సుదర్శన్ పిలువు ఇచ్చారు.

# చెబర్తి లో మహాత్మా గాంధీకి ఘన నివాళి




**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చెబర్తి లో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ర్యాకం యాదగిరి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బబ్బూరు రాందాస్ గౌడ్,సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా భారత దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, గ్రామ పాలక వర్గం,మాజీ ఉప సర్పంచ్ స్వామి,సీనియర్ నాయకులు నయీం షరీఫ్,సంజీవ్,జాలని యాదగిరి, చిన్ని కృష్ణ,గుడాల నరేశ్,కొత్త శ్రీనివాస్,కొంతం యాదగిరి,కరుణాకర్,బాలాజీ న్యూరో గజ్వేల్ హాస్పిటల్ యాజమాన్యం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి, పట్టించుకోని అధికారులు

## రేషన్ కార్డు మంజూరు విషయంలో లంచాలు తీసుకొని పనిచేసారంటూ పలువురి ఆరోపణ



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు దారుల పట్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి అంటూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు వ్యక్తులు మండల తహసిల్దార్ సరిత కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు విషయంలో, ఇతర జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ,మరణ ధ్రువీకరణ వంటి దరఖాస్తుదారుల నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్నారని, లంచం ఇయ్యని ఎడల ఆ దరఖాస్తు దారుని దరఖాస్తులను పెండింగ్ లలో పెట్టడం లేదా ఎక్కడో మిస్ అయిందంటూ మరల దరఖాస్తు చేసుకోవాలని కారణాలు చెపుతున్నారని పలువురు ఆరోపించారు. మర్కూక్ గ్రామానికి చెందిన బింగి స్వామి తన కూతురు అక్షయ ఉన్నత చదువులకు గాను జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు ఇవ్వగా నేల గడిచిన ఇవ్వకపోవడంతో సిబ్బందిని ప్రశ్నించారు. సిబ్బంది ఎక్కడో పోయింది అని చెప్పి, మళ్లీ దరఖాస్తు చేసుకోమని చెప్పారని మరల దరఖాస్తు ఇచ్చి కూడా ఆరు నెలలు గడుస్తోందని ఇంకా మా కూతురు జనన ధ్రువీకరణ పత్రాలు మాకు ఇవ్వలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తులు సమర్పించుకున్న పలువురు వ్యక్తులు అర్హులమై ఉండి రేషన్ కార్డులు ఇంకా రాకపోవడం ఏంటని, తమ తరువాత అప్లై చేసిన వారివి తొందరగా రావడం పై ఆర తీశారు. తహసిల్దార్ కార్యాలయంలో 800 నుండి 1500 వరకు లంచం తీసుకుని మాకు పని చేసి పెట్టారంటూ పలువురు వ్యక్తులు అర్హులైన వారితో వెల్లడించినట్లు తెలిపారు. ఈ అక్రమ వ్యవహారం మండల తహసిల్దార్ సరిత గంభీరంగా పరిగణించి సంబంధిత వ్యక్తిపై సమగ్ర విచారణ జరపాలని లేనియెడల బాధితులను తీసుకొని కలెక్టర్ వద్దకు వెళ్లి మండల తహసిల్దార్, సిబ్బందిపై ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# మంత్రి ప్రశంసలు అందుకున్న వైజ్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు







**అక్షర విజేత . నల్లజర్ల.:** తూర్పుగోదావరి కాకినాడ జేఎన్టీయూలో జరిగిన ఆవిష్కరణ ప్రదర్శన కార్యక్రమంలో నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం వైజ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో. 25 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.వైజ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 9 మంది పాల్గొని వారు ప్రదర్శించిన మహిళల రక్షణ డ్రోన్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తక్షణ నిఘా. మరియు ముప్పు గుర్తింపు. అత్యవసర హెచ్చరిక.. ఎస్ ఓ ఎస్ వ్యవస్థ . జి ఐ పి ఎస్ ట్రాకింగ్. సురక్షిత మార్గం స్వయం చాలక ఎస్కార్ట్. రక్షణ తదితర విషయాలను డ్రోన్ ద్వారా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు వివరించారు వీరిని మంత్రి నారా లోకేష్ అభినందించారు

# తాండూర్ మున్సిపాలిటీలో జెండా ఎగరవేస్తం














## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం 30 స్థానాలు పక్క ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మెరికల్ లాంటి అభ్యర్థులను ఎంపిక చేశామని 30 స్థానాలలో గెలుపు మాదేనని తప్పకుండా తాండూర్ బల్దియాపీఠం కైవసం చేసుకొని తీరుతామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.... శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేలా అభ్యర్థులను ఎంపిక చేసిందని, 30, స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని బల్దియపీఠం, దక్కించుకుంటుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అంకితభావంతో శ్రమ ప్రజాసేవ చేయాలనుకుని వాళ్లను సామాజిక కోణాలలో శోధించి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి వచ్చిందని ఆ కోణంలోనే అభ్యర్థులను ఎన్నిక చేసామని కాంగ్రెస్ పార్టీ తాండూరు మునిసిపాలిటీలో జెండా ఎగరవేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. తాండూర్ ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఇంకా తాండూర్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నామని తప్పకుండా తాండూరును అభివృద్ధి దిశలో నడపడానికి కృషి చేయాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాల్సిన అవసరం ఉందని కోరారు.



# పాములపర్తి యువకులకు సిపి చేతుల మీదుగా అవార్డు

## రోడ్డు భద్రత అవగాహన షార్ట్ ఫిలిమ్ కు ప్రశంసలు

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ఫ్లాష్ ఫ్రేమ్ టీమ్ యువకులు వాహనదారుల రోడ్డు భద్రత,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మర్కూక్ ఎస్సై దామోదర్ సహకారంతో తీసినటువంటి షార్ట్ ఫిలింకు శుక్రవారం రోజు సిద్దిపేట సిపి సాధన రష్మీ పెరుమల్ ఐపీఎస్ చేతుల మీదుగా మర్కూక్ ఎస్సై దామోదర్ తో కలిసి ఫ్లాష్ ఫ్రేమ్ టీమ్ యువకులు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ యువకులు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీసులతో కలిసి షార్ట్ ఫిలిమ్ తీయడం అభినందనీయమని,ఎస్సై దామోదర్ ను యువకులను అభినందించారు. సిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్న యువకులను గ్రామస్తులు అభినందించారు.

# పురపాలక పీఠం పై బిఆరెస్ జెండా ఎగురవేస్తాం..





మాజీ ఎమ్మెల్యేపైలెట్ రోహిత్ రెడ్డి




**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పురపాలక పీఠం బిఆరెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని 36 వార్డులలో అత్యధిక స్థానాలలో గులాబీ జెండాను ఎగరేసి బీఆరెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింహులు సారథ్యంలో మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటామని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయిపూర్ నుండి పురపాలక కార్యాలయం వరకు పెద్దసంఖ్యలో ర్యాలీగా 9,10వ వార్డుల నుండి పట్లోళ్ల దీప,పట్లోళ్ల నర్సింహులు రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి మరియు పార్టీ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు పంజుగల శ్రీశైల్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొన్నారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు దిశ నిర్దేశం చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి గతంలో మనం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గురించి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి ప్రజలకు అర్థం అయ్యేవిధంగా వివరించి చెప్పాలని. ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోవద్దని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ సీనియర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికె విజయలక్ష్మి, నాయకులు శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు

## సీనియర్ సిటిజన్ల రైల్వే టిక్కెట్లపై మళ్లీ రాయితీ ప్రకటించనుందా



సీనియర్ సిటిజన్ల రైల్వే టిక్కెట్లపై మళ్లీ రాయితీ ప్రకటించనుందా? సీనియర్ సిటిజనకు రాయితీలు అదిచడానికి ఏటా రూ.1,600 నుడి 2,000 కోటు ఖరు చేసునటు రైలేలు అపటో పకటిచాయి. పయాణికుల సఖ తగడ, అనేక సరీసులు నిలిపివేయడ రైలేలను పతికూలగా పభావిత చేశాయి. దేశలో రైలు సేవలు.. కేద బడెట్ పకటనకు సమయ దగరపడుతోది. బడెట్‌లో కేద పభుత సామానులను పతక్షగా పభావిత చేసే అనేక నిరయాలు తీసుకునే అవకాశ ఉదని సమాచార. సీనియర్ సిటిజనకు ఉపశమన కలిగిచే నిరయాలు కూడా ఉడే అవకాశ ఉది. రైలే టికెటపై సీనియర్ సిటిజనకు ఇచే రాయితీలను కేద పభుత తిరిగి పారభిచే అవకాశ ఉదని తెలుసోది.కోవిడ్ కారణగా రైలేలు సీనియర్ సిటిజనకు మజూరు చేసిన రాయితీలను మారి 2020లో నిలిపివేశాయి. దీనిని తిరిగి తీసుకురావడానికి కేద రైలే మతిత శాఖ, ఆరిక మతిత శాఖ మధ చరలు జరుగుతునటు తెలిసిది. రాయితీని తిరిగి తీసుకువసే 60 ఏళు పైబడిన పురుషులు, 58 ఏళు పైబడిన మహిళలు టికెట్ ఛారీలలో రాయితీ పొదుతారు. కోవిడ్ కు ముదు భారతీయ రైలేలు పురుషులకు 40 శాత, మహిళలకు 50 శాత డిసౌట్ అదిచేది. ఈ డిసౌట్ సీపర్, థర్ ఏసీ, సెకడ్ ఏసీ, ఫస్ ఏసీతో సహా అని తరగతులకు వరిసుది. అయితే కోవిడ్ తరాత రైలేలు తీవ ఆరిక ఇబదులను ఎదురొనపుడు ఈ డిసౌటను నిలిపివేశారు.సీనియర్ సిటిజనకు రాయితీలు అదిచడానికి ఏటా రూ.1,600 నుడి 2,000 కోటు ఖరు చేసునటు రైలేలు అపటో పకటిచాయి. పయాణికుల సఖ తగడ, అనేక సరీసులు నిలిపివేయడ రైలేలను పతికూలగా పభావిత చేశాయి. దేశలో రైలు సేవలు ఇపుడు పూరి సామరానికి తిరిగి రావడమే రదు చేసిన రాయితీలను తిరిగి మజూరు చేయడానికి కారణ. బడెట్‌లో ఈ పకటన దూర పాతాలకు పయాణిచే సీనియర్ సిటిజనకు చాలా ఉపయోగకరగా ఉటుది.

## మైండ్ బ్లాక్ అయ్యే ఆఫర్. రూ. 2 లక్షలు ఉంటే చాలు.. ఈ కారు ఇంటికి తెచ్చుకోవచ్చు



టాటా సియెర్రా కొత్త లుక్‌తో మార్కెట్‌లోకి వచ్చేసింది. రూ. 11.49 లక్షల నుంచి ప్రారంభమయ్యే ఈ ఎస్‌యూవీని కేవలం రూ. 2 లక్షల డౌన్ పేమెంట్‌తో మీ సొంతం చేసుకోవచ్చు. పెట్రోల్, డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో.. త్వరలో ఎలక్ట్రిక్ వేరియంట్‌తో అందుబాటులోకి రానుంది.ఐకానిక్ ఎస్‌యూవీ టాటా సియెర్రా కొత్త లుక్‌తో మార్కెట్‌లోకి వచ్చేసింది. న్యూ లుక్, శక్తివంతమైన ఇంజిన్లు, అందుబాటు ధరలో దొరుకుతోంది. 1990లలో మొదటిసారిగా మార్కెట్‌లోకి వచ్చిన ఈ కారు అప్పట్లో తెగ క్రేజ్ సంపాదించింది. ఇప్పుడు, సరికొత్త టెక్నాలజీ, ప్రీమియం ఇంటీరియర్స్, న్యూ లుక్‌తో కస్టమర్లను మరింతగా ఆకట్టుకోబోతోంది. కొత్త టాటా సియెర్రా బేస్ మోడల్ ధర రూ. 11.49 లక్షల నుంచి ప్రారంభమై, టాప్ మోడల్ ధర రూ. 18.49 లక్షల వరకు ఉంటుంది. అయితే ఈ ధరలు వివిధ నగరాలు, షోరూమ్‌లను బట్టి మారే అవకాశం ఉంది. అలాగే కస్టమర్లు కేవలం రూ. 2 లక్షల డౌన్ పేమెంట్ చెల్లించి ఈ కారును ఈఎమ్ఐ ద్వారా పొందొచ్చు. సియెర్రా ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ వెర్షన్లలో అందుబాటులో ఉంది. ఈ సంవత్సరంలో దీని ఎలక్ట్రిక్ వెర్షన్ కూడా మార్కెట్‌లోకి రానుంది. ఇంజిన్ ఆప్షన్ల విషయానికి వస్తే.. ఇందులో 1.5 లీటర్ టిజిడిఐ హైపీరియన్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఒకటి. ఇది 6-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. 160 బీహెచ్‌పి పవర్, 255 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మరొకటి 1.5 లీటర్ నాచురల్లీ ఆస్పిరేటెడ్ రెవోట్రాన్ పెట్రోల్ ఇంజిన్. ఇది 6-స్పీడ్ మాన్యువల్ లేదా 7-స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో అందుబాటులో ఉంటుంది. 106 బీహెచ్‌పి పవర్, 145 ఎన్‌ఎమ్ టార్క్‌ను అందిస్తుంది. డీజిల్ వేరియంట్‌లో 1.5 లీటర్ కైరోజెట్ ఇంజిన్ ఉంది. ఇది మాన్యువల్ గేర్‌బాక్స్‌తో 118 బీహెచ్‌పి పవర్, 260 ఎన్‌ఎమ్ టార్క్, ఆటోమేటిక్ వేరియంట్‌లో 280 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో టాటా సియెర్రా.. క్రెటా, సెల్టోస్, డస్టర్ లాంటి ఎస్‌యూవీలతో పోటీ పడనుంది.

## ఏసీ, రిఫ్రిజిరేటర్,ఫ్యాన్లు, టీవీల ధరలు భారీగా పెరగనున్నాయా అసలు కారణం ఏంటి



మీరు ఎలక్ట్రానిక్స్ వస్తువులను కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీపై మరింత భారం పడే అవకాశం కనిపిస్తోంది. ఏసీ, రిఫ్రిజిరేటర్, ఫ్యాన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే ధరలు పెరగడానికి కారణం ఏంటో తెలుసుకుందాం.. మీరు ఎలక్ట్రానిక్స్ కొనాలని ఆలోచిస్తుంటే ఈ విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. రాగి ధరల నిరంతర పెరుగుదల ప్రభావం ఇప్పుడు మార్కెట్లో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ రంగాలలో ధరలు ప్రతి వారం మారుతూ ఉంటాయి. ఇది వ్యాపారుల ఉద్రిక్తతను పెంచింది. జనవరిలో రిఫ్రిజిరేటర్లు సహా అనేక ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగాయని చెబుతున్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో రాగితో తయారు చేసిన ప్రతిదాని ధరలు దాదాపు 10 శాతం పెరుగుతాయని తెలుస్తోంది. దీని అర్థం పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు +టు సంస్కరణల ప్రయోజనాన్ని పొందలేరు. ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లు వంటి అనేక గృహోపకరణాలను ఉపయోగిస్తారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను ప్రవేశపెట్టింది. దీని కారణంగా కార్ల నుండి ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్ల వరకు అనేక ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గాయి. కానీ ఇప్పుడు ఈ ఉపశమనం పొందడం కష్టమవుతుందని ఎలక్ట్రానిక్స్ డీలర్లు భావిస్తున్నారు.

**ధర ఎంత పెరిగింది?**

గత రెండు నెలల్లో రాగి ధర దాదాపు 40 శాతం పెరిగిందని, అంటే గతంలో కిలోకు రూ.1,000కి లభించే రాగి ధర ఇప్పుడు దాదాపు రూ.1,400కి చేరుకుందని నివేదికలు చెబుతున్నాయి. ఇది ఇప్పటికే మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. జనవరి ప్రారంభంలో ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లను తయారు చేసే అనేక కంపెనీలు తమ ధరలను పెంచాయి. వచ్చే నెలలో ఈ వస్తువుల ధరలు 10 శాతం పెరుగుతాయని భావిస్తున్నారు.రాగి ధర పెరగడం వల్ల సామాన్యులు, పారిశ్రామికవేత్తలు ఇద్దరిపై ఒత్తిడి పెరిగిందని పారిశ్రామికవేత్తలు తెలిపారు. కంపెనీలు ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్ల ధరలను పెంచాయి.

# ఇన్వెస్టర్లకు అలర్ట్.. ఈ స్టాక్ వ్యాల్యూ కేవలం 6 నెలల్లో 194 శాతం పెరిగింది ఎందుకో తెలుసా

రాగి ధరలు బంగారం, వెండికి పోటీగా దూసుకుపోతున్నాయి. జనవరి 29న హిందూస్తాన్ కాపర్ షేర్లు 20 శాతం పెరిగి రూ.760.05 చేరాయి. గత 6 నెలల్లో 194 శాతం ర్యాలీ చేసింది. ఇది పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు చూపుతోంది. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి..రాగి ధరలు కూడా బంగారం, వెండి పోటీ పడుతున్నాయి. తాజాగా జనవరి 29న హిందూస్తాన్ కాపర్ షేర్ల విలువ భారీగా పెరిగింది. చీూజులో కంపెనీ స్టాక్ 20 శాతం పెరిగి, దాని అప్పర్ సర్క్యూట్ పరిమితి రూ.760.05 వద్ద ముగిసింది. గత ఆరు నెలల్లో స్క్రిప్ట్ 194 శాతం పైగా ర్యాలీ చేసిందని డేటా చూపిస్తుంది. రాగి ధరలలో స్థిరమైన ర్యాలీ కారణంగా హిందూస్తాన్ కాపర్ షేర్లు దూసుకెళ్తున్నాయి. వీజశలో ఫిబ్రవరి నెలకు సంబంధించిన కాపర్ ఫ్యూచర్స్ ఉదయం ట్రేడింగ్‌లో 6.49 శాతం పెరిగి కిలోకు రూ.1,407 వద్ద ట్రేడవుతున్నాయి. శుక్రవారరో లోహం ధర జీవితకాల గరిష్ట స్థాయి రూ.1,432.35కి చేరుకుంది భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బలహీనమైన డాలర్ మధ్య భౌతిక ఆస్తులకు బలమైన పెట్టుబడిదారుల డిమాండ్ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో రాగి కూడా రికార్డు గరిష్టాన్ని తాకింది. షాంఘై ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్‌లో అత్యంత చురుకైన రాగి ఒప్పందం 0330 +మీ (ఉదయం 9:00 గంటలకు) మెట్రిక్ టన్నుకు 6.35 శాతం పెరిగి 108,740 యువాన్లకు (15,652.12 డాలర్లు) చేరుకుంది. ఈ సెషన్ ప్రారంభంలో ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి 109,570 యువాన్‌లను తాకింది. బంగారం, వెండిలో బలమైన లాభాల నుండి పెట్టుబడిదారులు తరలివెళ్లడంతో రాగి ధర పెరుగుతోందని వ్యాపారులు చెబుతున్నారు. శుక్రవారం వీజశలో రాగి ధర జీవితకాల గరిష్ట స్థాయి రూ.1,432.35కి చేరుకుంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బలహీనమైన డాలర్ మధ్య భౌతిక ఆస్తులకు బలమైన పెట్టుబడిదారుల డిమాండ్ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో రాగి కూడా రికార్డు గరిష్టాన్ని తాకింది.

**గోల్డ్‌మన్ సాచ్స్ విశ్లేషణ**



రాగి ఆధిపత్యం పెరుగుతుండటం ప్రపంచ మైనింగ్ రంగం ఆదాయ మిశ్రమాన్ని పునర్నిర్మిస్తోంది. ఇండోనేషియా మైనింగ్ అసోసియేషన్ ప్రకారం ఒకప్పుడు డాక్టర్ కాపర్ అని పిలువబడే ఈ లోహం ఇప్పుడు బ్లూమ్‌బెర్గ్ ఇంటెలిజెన్స్ వస్తువుల కింగ్ రూపాంతరం చెందింది. 2026 నాటికి వైవిధ్యభరితమైన మైనర్ల జుదీ×ణాలో రాగి వాటా 35 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా, ఇది ఎనిమిది సంవత్సరాల క్రితం 21 శాతం నుండి పెరిగింది. ప్రధానంగా పెరిగిన ఉత్పత్తి వాల్యూమ్‌ల కంటే అధిక ధరలు, పోర్ట్‌ఫోలియో సరళీకరణ కారణంగా ఇది జరిగింది. గోల్డ్‌మన్ సాచ్స్ రీసెర్చ్ ఇటీవల రాగి ధరల పెరుగుదల వెనుక మూడు కీలక అంశాలను గుర్తించింది.మొదటగా డిసెంబర్‌లో లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ గిడ్డంగుల నుండి లోహాన్ని ఉపసంహరించుకోవడానికి కొనుగోలుదారులు అభ్యర్థనలను బాగా పెంచారు. ఇది ఖూ వెలుపల గట్టి సరఫరా పరిస్థితులను నొక్కి చెబుతుంది. రెండవది, మౌలిక సదుపాయాలను శక్తివంతం చేయడానికి, చల్లబరచడానికి ఉపయోగించే డేటా సెంటర్‌లకు గణనీయమైన మొత్తంలో రాగి అవసరం కావడంతో, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ముడిపడి ఉన్న బలమైన డిమాండ్ అంచనాలు పెరిగాయి. మూడవ అంశం ఏమిటంటే ఖూ ఆర్థిక విధాన రూపకల్పన కూడా రాగి ధరల పెరుగుదలకు కారణం అవుతోంది.

# మళ్లీ పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు ఈ సారి ట్రంప్ తాతే కారణం



మళ్లీ పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. ఈ సారి ట్రంప్ తాతే కారణం..అమెరికా-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ చమురు మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. బ్రెంట్ ముడి చమురు ధరలు 70 డాలర్లు దాటగా, కూడా పెరిగింది. ట్రంప్ బెదిరింపులు, ఇరాన్ ప్రతిస్పందనతో పరిస్థితి విషమిస్తోంది. హార్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది.అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు ప్రపంచ చమురు మార్కెట్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నాయి. బ్రెంట్ ముడి చమురు ధరలు సెప్టెంబర్ తర్వాత మొదటిసారిగా బ్యారెల్‌కు 70 డాలర్లు దాటాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని బెదిరించిన తర్వాత ధరలలో ఈ పెరుగుదల కనిపించింది. లండన్ మార్కెట్లో బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ బ్యారెల్ కు 2.4 శాతం పెరిగి 70.06 డాలర్లకు చేరుకుంది. అమెరికా బెంచ్‌మార్క్, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ కూడా బ్యారెల్ కు 2.6 శాతం పెరిగి 64.82 డాలర్లకు చేరుకుంది. ఉద్రిక్తతలు తీవ్రమైతే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేస్తూ ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించి చర్చలకు వెంటనే ముందుకు రావాలని అన్నారు. ఏదైనా ఒప్పందం అణ్వాయుధాలతో సంబంధం లేకుండా ఉండాలని, అన్ని పార్టీలకు న్యాయంగా ఉండాలని ఆయన రాశారు. ఇరాన్ చర్చలు జరపకపోతే, పరిస్థితి మరింత తీవ్రంగా మారవచ్చని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి అమెరికాను స్పష్టంగా హెచ్చరించడంతో ఇరాన్ ఏదైనా సైనిక చర్యకు వేగంగా, కఠినంగా స్పందిస్తుందని, ఈ ప్రాంతంలో సంఘర్షణ భయాన్ని పెంచింది.మార్కెట్ నిపుణుడు డారెన్ నాథన్ ప్రకారం.. అమెరికా, ఇరాన్ మధ్య వివాదం తీవ్రమైతే, ఇరాన్ రోజువారీ చమురు ఉత్పత్తి సుమారు 3 మిలియన్ బ్యారెళ్లపై ప్రభావం చూపవచ్చు. అంతేకాకుండా ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైనదిగా పరిగణించబడే హార్ముజ్ జలసంధి ద్వారా చమురు, గ్యాస్ ట్యాంకర్ల కదలికకు అంతరాయం కలగవచ్చు. మార్కెట్ ప్రస్తుతం భయాన్ని అనుభవిస్తోందని నిపుణులు భావిస్తున్నారు. మాటల యుద్ధం తీవ్రమవుతున్న కొద్దీ, పెట్టుబడిదారులు చమురును సురక్షితమైన స్వర్గధామంగా చూస్తున్నారు. అందుకే బ్రెంట్ ముడి చమురు నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. పరిస్థితి మెరుగుపడకపోతే, రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉంది.

# ఆ వీధి మొత్తం బంగారమే.. ప్రపంచంలోనే మొట్టమొదటి గోల్డ్ స్ట్రీట్.. ఎక్కడంటే




దుబాయ్ ప్రభుత్వం ప్రపంచంలోనే తొలి 'గోల్డ్ స్ట్రీట్' ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. డీరా ప్రాంతంలో నిర్మించబడే ఈ నూతన 'దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్'లో వెయ్యికి పైగా బంగారు దుకాణాలుంటాయి. 'హోమ్ ఆఫ్ గోల్డ్'గా పిలువబడే ఈ ప్రాజెక్ట్ దుబాయ్‌ను బంగారం, ఆభరణాల వాణిజ్యానికి అతిపెద్ద అంతర్జాతీయ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.దుబాయ్ ప్రభుత్వం ఒక అద్భుతమైన ప్రణాళికను ప్రకటించింది. ప్రపంచంలోనే 'మొట్టమొదటి గోల్డ్ స్ట్రీట్' బంగారు దుకాణాలతో కూడిన వీధిని దుబాయ్‌లో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ దుబాయ్ కోసం కొత్త 'దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్'లో భాగం. దీనిని 'హోమ్ ఆఫ్ గోల్డ్' అని పిలుస్తారు. దుబాయ్‌ను బంగారం, ఆభరణాల వాణిజ్యానికి అతిపెద్ద కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ ప్రకటించారు.

**1,000 కి పైగా బంగారు దుకాణాలు**

ఈ గోల్డ్ స్ట్రీట్ పూర్తిగా బంగారంతో తయారు అవుతుంది. ఇప్పటికే బంగారు వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన దుబాయ్‌లోని డీరా ప్రాంతంలో ఈ రహదారిని నిర్మిస్తున్నారు. పర్యాటకులు బంగారం, ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ కొత్త డిస్ట్రిక్ట్‌లో రిటైల్ దుకాణాలు, హోల్‌సేల్ ట్రెండింగ్, బులియన్ (బంగారు కడ్డీలు), పెట్టుబడి, ఆభరణాలకు సంబంధించిన ప్రతిదీ ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇక్కడ కనీసం వెయ్యికి పైగా రిటైల్ బంగారు దుకాణాలు ఉంటాయి. అందువల్ల ఇది పర్యాటకులు, వ్యాపారులకు పెద్ద ఆకర్షణగా ఉంటుంది. దుబాయ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం దుబాయ్ ఫెస్టివల్స్ అండ్ రిటైల్ ఎస్టాబ్లిష్‌మెంట్ కింద పనిచేసే ఇత్రా దుబాయ్ ఈ ప్రాజెక్టును ప్రారంభించింది.ఈ వీధి రూపకల్పన, కచ్చితమైన స్థానం, పూర్తి సమయం పూర్తి వివరాలను దశలవారీగా విడుదల చేస్తారు. ప్రాజెక్ట్ ప్రారంభంలో దుబాయ్ ప్రభుత్వం తన మొదటి వీడియోను విడుదల చేసింది. దుబాయ్ ఎల్లప్పుడూ లగ్జరీ, ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందింది. బుర్జ్ ఖలీఫా, పామ్ ఐలాండ్స్, ఇప్పుడు గోల్డ్ స్ట్రీట్ దుబాయ్ గర్వకారణంగా ఉంటాయి.



# నన్ను ఇలా చేసినవాడి నాశనం చూశాకే చస్తా.. చలాకి చంటి ఎమోషనల్ కామెంట్స్..



బుల్లితెరపై జబర్దస్త్ కామెడీ షోకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎంతోమంది హాస్యనటులకు జీవితాన్నిఇచ్చింది. ఈ షో ద్వారా కమెడియన్లుగా సినీరంగంలోకి అడుగుపెట్టి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఇప్పుడు సినిమాలకు, టీవీ షోలకు దూరంగా ఉంటున్నారు. జబర్దస్త్ కామెడీ షో ద్వారా గుర్తింపు పొందిన హాస్యనటులు చాలా మంది ఉన్నారు. అందులో కమెడియన్ చలాకీ చంటి ఒకరు. తన చలాకీతనం.. కామెడీ టైమింగ్ తో.. తన స్టైల్లో పంచులు వేస్తూ ప్రేక్షకులను నవ్వించారు. ఈ షో ద్వారా చాలా పాపులర్ అయ్యాడు. అలాగే సినిమాల్లో హాస్యనటుడిగా అలరించాడు. ఎప్పుడూ తన కామెడీ స్క్రిప్టులతో ప్రేక్షకులను మెప్పించిన చలాకీ చంటి.. ఆకస్మాత్తుగాసినిమాకు దూరమయ్యాడు. అదే సమయంలో గుండెకు సంబంధిత అనారోగ్యంతో చంటి ఆసుపత్రి పాలయ్యారు. ఆ తర్వాత కోలుకుని తిరిగి వచ్చాడు. కానీ సినిమాలకు , బుల్లితెరకు దూరంగా ఉంటున్నాడు. ఇదెలా ఉంటే.. చలాకీ చంటి గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరలవుతున్నాయి. సినీరంగంలో తనకు చాలా మందితో పరిచయం ఉందని.. కానీ తాను కష్టాల్లో ఉన్నప్పుడు ఏ ఒక్కరు పలకరించలేదని అన్నారు. డబ్బు ఉంటేనే ఈలోకం పలకరిస్తుందని..చివరకు మనం పెంచుకున్న కుక్క అయినా సరే దానికి రోజూ చికెన్, మటన్ తినిపిస్తేనే వచ్చి తోక ఊపుతుందని చెప్పుకొచ్చాడు. తాను జబర్దస్త్ లో ఉండి.. అటు సినిమాల్లోనూ ఈవెంట్లు స్కిట్లలో బాగా డబ్బు సంపాదిస్తున్నప్పుడు అందరూ తన చుట్టూ ఉండేవారిని.. కష్టాల్లో ఉన్నప్పుడు ఒకడు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత కష్టమైనా, నష్టమైనా డబ్బు సంపాదిస్తున్నట్లు కనిపించాలని.. లేకపోతే ఎవరూ పట్టించుకోరని.. దేనికి పిలవరని అన్నారు. ఇది కలియుగమని.. ఇక్కడ ఎవరిని నమ్మడానికి వీలు లేదని అన్నారు. తనకు ఈగో ఎక్కువ అని షూటింగ్ కు వస్తే చాలా డబ్బు తీసుకుంటానని కొంతమంది తన గురించి నెగిటివ్ గా ప్రచారం చేశారని.. తనకు సంబంధం లేని గొడవల్లో తన పేరు ఇరికించి అవకాశాలు రాకుండా చేశారని .. తన గురించి అలా ప్రచారం చేసినవారు సర్వనాశనమవుతారని.. వారి నాశనం చూశాకే చస్తానని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం చలాకీ చంటి చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి.

# ఆర్తి అగర్వాల్ చెల్లెలు గుర్తుందా అప్పట్లో క్రేజీ హీరోయిన్ ఇప్పుడేం చేస్తుందంటే



హీరోయిన్ ఆర్తి అగర్వాల్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 16 ఏళ్ల వయసులోనే కథానాయికగా తెరంగేట్రం చేసింది. తొలి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత వరుస సినిమాలతో తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. అంతలోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. సినీరంగుల ప్రపంచంలో హీరోయిన్లుగా ఓ వెలుగు వెలిగిన తారలు... అంతలోనే ఈ లోకాన్ని విడిచివెళ్లిపోయారు. దివ్య భారతి, సౌందర్య, సిల్క్ స్మిత వంటి తారలు సినీరంగంలో చక్రం తిప్పారు. చిన్న వయసులోనే కన్నుమూశారు. అలాగే హీరోయిన్ ఆర్తి అగర్వాల్ సైతం చిన్న వయసులోనే మరణించారు. నువ్వు నాకు నచ్చావ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఆర్తి అగర్వాల్.. ఆ తర్వాత అగ్ర హీరోలతో సరసన నటించి మెప్పించింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఆమె.. బరువు తగ్గడానికి సర్జరీ చేయించుకుంది. ఆ సర్జరీ వికటించడంతో ప్రాణాలు కోల్పోయింది. ఇప్పటికీ ఆర్తి అగర్వాల్ మరణం సినీరంగానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కానీ మీకు తెలుసా.. ? ఆర్తి అగర్వాల్ చెల్లెలు సైతం ఇండస్ట్రీలో తోపు హీరోయిన్. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆర్తి అగర్వాల్ చెల్లెలు క్రేజీ హీరోయిన్. అక్క బాటలోనే నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. ఆర్తి అగర్వాల్ మరణం తర్వాత ఆమె చెల్లెలు సైతం సినిమాలకు దూరమైంది. ఆమె పేరు అదితి అగర్వాల్. సరిగ్గా 23 ఏళ్ల కిందట కే. రాఘవేంద్రరావు దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటించిన గంగోత్రి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా హిట్టు అందుకున్న ఆమె.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేకపోయింది. ఆమెకు తన అక్క స్థాయిలో క్రేజ్ తెచ్చిపెట్టలేకపోయింది. చివరగా కొడుకు సినిమాలో నటించింది. ఆ తర్వాత ఆమెకు మరో అవకాశం రాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ న్యూజెర్సీలో సెటిల్ అయిపోయింది. ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గానే ఉందట. సినిమాలకు దూరమైనప్పటికీ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో కనిపిస్తుంది. కొన్ని రోజుల క్రితం బన్నీతో కలిసి దిగిన ఫోటో నెట్టింట వైరల్ అయ్యింది.

# పవన్ కళ్యాణ్ కోసం లారీలో జనాలు వచ్చేవారు.. ఆమె వల్లే ఆ సినిమాలో ఛాన్స్ వచ్చిందని రాశి



సీనియర్ హీరోయిన్ రాశి ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే.. బాలనటిగా తెరంగేట్రం చేసి ఆ తర్వాత కథానాయికగా ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. పవన్ కళ్యాణ్ సరసన గోకులంలో సీత, జగపతి బాబు జోడిగా శుభాకాంక్షలు, పెళ్లి పందిరి, స్నేహితులు, ప్రేయసి రావే వంటి హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేసింది. ఒకప్పుడు తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న హీరోయిన్స్ లో రాశి ఒకరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాశి.. అప్పట్లో ఆమె అందానికి, నటనకు కుర్రకారు ఫిదా అయ్యారు. చైల్డ్ ఆర్టిస్టుగా ఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అప్పట్లో టాప్ హీరోయిన్ గా దూసుకుపోయిన ఆమె.. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. సీరియల్స్, సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రాశి వయసు 45 సంవత్సరాలు. ప్రస్తుతం సీరియల్స్ తో పాటు సినిమాల్లోనూ బిజీగా ఉన్న రాశి ఇటీవల పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాశి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. రాశి మాట్లాడుతూ.., పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో తన మొదటి సినిమా గోకులంలో సీత అనుభవాలుపంచుకున్నారు. గోకులంలో సీత సినిమాలో ఛాన్స్ రావడానికి కారణం చిరంజీవి సతీమణి సురేఖ అని తెలిపారు రాశి. శుభాకాంక్షలు సినిమాలో రాశి నటన చూసి సురేఖ గారు ఆమెను ఇంటికి పిలిపించారని తెలిపారు రాశి. దాంతో నేను చిరంజీవి గారి కోసం అనుకుని, తన ఆల్బమ్ తో వెళ్ళానని, అక్కడ చిరంజీవి గారు తన ఆల్బమ్ చూసి ఒక ఫోటోషూట్ చేయిస్తానని చెప్పారని రాశి తెలిపారు. ఆతర్వాత సురేఖ గారు పవన్ కళ్యాణ్ రెండో చిత్రం గోకులంలో సీత కోసం ఒక మంచి నటి కావాలని రాశిని ఎంపిక చేశారని తెలిపారు రాశిశుభాకాంక్షలులోని ఆనందమానందమాయే, గుండె నిండా గుడి గంటలు పాటల్లో తన నటన సురేఖ గారికి ఎంతగానో నచ్చిందని తెలిపారు రాశీ. పవన్ కళ్యాణ్ కు అప్పటికే అద్భుతమైన క్రేజ్ ఉండేదని, సినిమా ప్రారంభోత్సవాలకు ప్రజలు లారీల మీద వచ్చేవారని రాశి గుర్తుచేసుకున్నారు. అయితే, గోకులంలో సీత షూటింగ్ చాలా సైలెంట్ గా , తక్కువ మంది యూనిట్ సభ్యులతో జరిగిందని, బోయపాటి శ్రీను వంటి వారు అప్పుడు అసోసియేట్స్ గా పని చేశారని అన్నారు రాశి గుర్తు చేసుకున్నారు. ఇక పవన్ కళ్యాణ్ షూటింగ్ సమయంలో చాలా రిజర్వ్ డ్ గా, కేవలం గుడ్ మార్నింగ్, బాయ్ అని మాత్రమే పలకరించేవారని తెలిపారు. చాలా సంవత్సరాల తరువాత, రాశి తన కుమార్తె మొదటి పుట్టినరోజుకు ఆహ్వానించడానికి పవన్ ను కలిశానని.. దాదాపు 15-20 నిమిషాల పాటు గోకులంలో సీత, పాటలు, తన నాట్యం, తన కుటుంబం గురించి పవన్ కళ్యాణ్ తో మాట్లాడారని, మాట్లాడిన తర్వాత పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి తనను కారు వరకు పంపించారని రాశి గుర్తుచేసుకున్నారు రాశి.

# 'ఎన్టీఆర్ కి ఉన్న సత్తా మరెవ్వరికీ ఉండదు.. ఎవ్వరూ కూడా పోటీ కాదు'



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్?పై ప్రశంసల వర్షం కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్?కు ఉన్నంత అపారమైన సత్తా మరే ఇతర నటుడికీ లేదని కోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. నటుడు కోట శ్రీనివాసరావు జూనియర్ ఎన్టీఆర్ నటనపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్?కు అపారమైన సత్తా ఉందని, మాటలు, నృత్యాలు, జ్ఞాపకశక్తిలో అగ్రస్థానంలో నిలుస్తాడని కొనియాడారు. సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని విజయవంతంగా నిలబెట్టగల ఏకైక నటుడిగా ఆయన జూనియర్ ఎన్టీఆర్?ను ప్రశంసించారు. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్?పై ప్రశంసల వర్షం కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్?కు ఉన్నంత అపారమైన సత్తా మరే ఇతర నటుడికీ లేదని కోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి మంచి నటులు ఉన్నప్పటికీ, జూనియర్ ఎన్టీఆర్?లోని ప్రత్యేక సామర్థ్యం వేరని ఆయన అభిప్రాయపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తన తాత, దివంగత నటుడు సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని విజయవంతంగా నిలబెట్టగలడని, ఇప్పటికే ఆ పని చేశాడని కోట శ్రీనివాసరావు ప్రశంసించారు. జూనియర్ ఎన్టీఆర్ "వాక్ శుద్ధి", అద్భుతమైన మాట పఠనం, మంచి జ్ఞాపకశక్తి, చక్కని డ్యాన్స్ లాంటి అనేక ప్రతిభలను కలిగి ఉన్నాడని ఆయన వివరించారు. చంద్రమోహన్ లాగే, జూనియర్ ఎన్టీఆర్ పొట్టిగా ఉన్నప్పటికీ, అది అతని ప్రత్యేకతకు తోడ్పడుతుందని, అది అతనికి అడ్డంకి కాదని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఎవరికీ పోటీ కాదని, అతనికి ఎవరూ పోటీ కారని కోట శ్రీనివాసరావు అన్నారు. "బృందావనం" షూటింగ్ సమయంలో జూనియర్ ఎన్టీఆర్ తనను "బాబాయ్" అని పిలిచేవాడని ఆయన గుర్తుచేసుకున్నారు.

# ఇదేం ట్విస్ట్.. అప్పుడే ఓటీటీలో కార్తీ కొత్త సినిమా.. తెలుగులోనూ స్ట్రీమింగ్.. అధికారిక ప్రకటన




కోలీవుడ్ స్టార్ కార్తీ హీరోగా నటించిన తాజా చిత్రం 'వా వాత్తియార్?'. సంక్రాంతికి విడుదలైన ఈ మూవీ ఓ మోస్తరుగా ఆడింది. అయితే ఈ సినిమాను 'అన్నగారు వస్తారు' పేరుతో తెలుగులోకి రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ థియేటర్స్? దొరకకపోవడంతో టాలీవుడ్?లో విడుదల కాలేదు. తమిళ స్టార్ కార్తీ హీరోగా వచ్చిన లేటెస్ట్ సినిమా 'వా.. వాతియార్'. దర్శకుడు నలన్? కుమారస్వామి తెరకెక్కించిన ఈ సినిమాలో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్ గా నటించింది. పలు సార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్, ట్రైలర్ లు ఆసక్తికరంగా ఉండడంతో ఈ సినిమాపై అంచనాలు మంచిగానే ఉన్నాయి. అయితే విడుదల తరువాత మాత్రం అంతగా రెస్పాన్స్ రాలేదు. స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా నీరసంగా ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉంటే ఇదే సినిమాను 'అన్నగారు వస్తారు' అనే టైటిల్ తో తెలుగులో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ సంక్రాంతి సమయంలో థియేటర్స్ దొరక్క పోవడంతో తెలుగు డబ్బింగ్ వెర్షన్ విడుదల కాలేదు. అయితే ఇప్పుడు ఈ సినిమాను డైరెక్టుగా ఓటీటీలోకి తీసుకొస్తున్నారు. ఒరిజినల్ వెర్షన్ తో పాటు తెలుగు, కన్నడం, హిందీ, మలయాళం భాషల్లో కార్తీ సినిమాను స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. 'అన్నగారు వస్తారు' ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ దక్కించుకుంది. ఈ మేరకు జనవరి 28 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. స్టూడియో గ్రీన్? బ్యానర్?పై కేఈ జ్ఞానవేల్? రాజా నిర్మించిన ఈ సినిమాలో సత్యరాజ్, రాజ్?కిరణ్, నిళల్?గళ్ రవి, ఆనందరాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరన్, జి.ఎం. సుందర్, మధుర్ మిట్టల్ వడివుక్కరసి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. మరి థియేటర్స్ లో నెగెటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమాకు ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.




# అందాలతో కవ్విస్తున్న అవికా గోర్.. ఫోటోలకు ఫిదా అవ్వాల్సిందే





చిన్నారి పెళ్లికూతురు అనగానే అవికా గోర్ గుర్తుకోచేస్తుంది. అంతలా ఆ సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సీరియల్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అవికా ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. చిన్నారి పెళ్లికూతురు అనగానే అవికా గోర్ గుర్తుకోచేస్తుంది. అంతలా ఆ సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సీరియల్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అవికా ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో ప్రేక్షకులను హీరోయిన్ గా పలకరించింది. ఈ ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి విజయాలను అందుకుంది. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో ప్రేక్షకులను హీరోయిన్ గా పలకరించింది. ఈ ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి విజయాలను అందుకుంది. ఆతర్వాత తెలుగులో వరుసగా అవకాశాలు అందుకుంది. రాజ్ తరుణ్ తో సినిమా చూపిస్తా మామ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది. ఆతర్వాత రాజుగారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. ఆతర్వాత తెలుగులో వరుసగా అవకాశాలు అందుకుంది. రాజ్ తరుణ్ తో సినిమా చూపిస్తా మామ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది. ఆతర్వాత రాజుగారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. కానీ ఈ చిన్నది హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత ఈ చిన్నదని మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. కానీ ఈ చిన్నది హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత ఈ చిన్నదని మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com